# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 89 | శనివారం 29-03-2025 | పేజీలు : 12 | వెల-6







## మోస్ట్ పవర్ ఫుల్ ఇండియన్స్ లిస్ట్‌లో

# మోదీ టాప్

### సెకండ్, థర్డ్ ప్లేస్‌లలో అమిత్ షా, జైశంకర్

**తొమ్మిదో స్థానంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్**

14వ ప్లేస్‌లో చంద్రబాబు, 73వ స్థానంలో పవన్

అల్లు అర్జున్‌కు 92, రోహిత్ శర్మకు 48వ స్థానం

**మాజీ సీఎంలు కేసీఆర్, జగన్‌కు దక్కని చోటు**

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ –100 జాబితా రిలీజ్

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మోస్ట్ పవర్ ఫుల్ ఇండియన్స్ జాబితా రిలీజైంది. వరుసగా మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ టాప్ పొజిషన్ లో నిలిచారు. జవహర్ లాల్ నెహ్రూ తర్వాత మూడో సారి కేంద్రంలో పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాదరణ తగ్గకుండా చేసిందని నివేది తెలిపింది. రెండో స్థానంలో అమిత్ షా, మూడో స్థానంలో కేంద్రమంత్రి జైశంకర్, నాలుగో స్థానంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 9వ స్థానంలో నిలిచారు.

### 28వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఈ 100 లో 28 వస్థానంలో నిలిచారు. గతంలో ఆయన స్థానం 38గా ఉండేది. పది ర్యాంకులు మెరుగు పడటం విశేషం. 2021లో టీపీసీసీ చీఫ్‌గా నియమితులైన తర్వాత పార్టీలో అసంతృప్తిని ఎదుర్కోవడంతోపాటు వర్గపోరుతో కూడిన కాంగ్రెస్ పార్టీని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయంవైపు నడిపించారని ఈ నివేదిక పేర్కొన్నది. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌ను ఓడించి ఆ పార్టీకి షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డి బయటివ్యక్తి అని కనిపించినప్పటికీ ఆ విమర్శలన్నింటినీ దాటుకుని పార్టీని విజయతీరంవైపు నడిపినట్లు ఈ రిపోర్టు తెలిపింది. ఆరు గ్యారెంటీల హామీ అమలు ఆయన ముందున్న ప్రధానమైన సవాలు అని పేర్కొంది ఐఈ-100 నివేదిక. యాక్టివ్ అవుతున్న బీజేపీని ఎదుర్కోవడం ఆయనకు సవాలు అని తెలిపింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పార్టీని గెలిపించుకోవాల్సి ఉందని సూచించింది.



## ఐఐటీఎంలో తెలుగు హవా..

### విద్యార్థులతో బాబు సరదా సంభాషణ

పరిశోధక విద్యార్థుల కోరిక మేరకు చంద్రబాబు చివరిలో తెలుగులో ప్రసంగించారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా జన్మభూమిని, కర్మభూమిని మరువకూడదని సూచించారు. వెంటనే విద్యార్థులు 'తెలుగుదేశాన్ని మరువం సార్' అని అనగా, చంద్రబాబు పెద్దగా నవ్వారు. "తెలుగుదేశాన్ని తప్పకుండా గుర్తుంచుకోండి. మంచి రాజకీయ పార్టీ బలంగా ఉంటేనే ప్రజలకు మంచి పథకాలు అమలు చేయగలుగుతాం' అని వ్యాఖ్యానించారు. 25 యేళ్లకు ముందు జనాభా నియంత్రణ ఉండేదని, ప్రస్తుతం జనాభా నిర్వహణ తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థవంతంగానే అమలు చేశాయని, ప్రస్తుతం జనాభా నిర్వహణపై అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే ఉత్తరాది రాష్ట్రాలు జనాభాలో ఉన్నతస్థితికి చేరుకుని ఉత్తరాదివారంతా దక్షిణాది రాష్ట్రాలకు వలసగా వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. చంద్రబాబు తెలుగు ప్రసంగాన్ని ముగించేందుకు సిద్ధమవుతుండగా 'వాట్ ఎబౌట్ పవన్, బాలయ్య సార్' అంటూ కొంతమంది విద్యార్థులు కేకలేశారు. ఇందుకు చంద్రబాబు చిరునవ్వులు చిందిస్తూ.. 'పవన్ కల్యాణ్, బాలకృష? బాగానే ఉన్నారు' అంటూ సమాధానమిచ్చారు. ఆ తర్వాత 'అందరికీ వణక్కం' అంటూ చంద్రబాబు ప్రసంగం ముగించారు.


-మిగతా 2లో


## మయన్మార్ భూకంపంలో 182కి పెరిగిన మృతుల సంఖ్య

ఆగ్నేయాసియా దేశాలను వణికించిన భారీ భూకంపం

మయన్మార్ లో 7.7 తీవ్రతతో భూకంపం

మయన్మార్ లో ఒక్కరోజే మూడు వరుస భూకంపాలు



## నరకం చూపిస్తా.. నాయాలా!

టెక్కలిలో ఎలా ఉద్యోగం చేస్తావో చూస్తా

ఎమ్మెల్సీ ఇంటికొచ్చి కనెక్షన్ కట్ చేశావంటే ఎంత ధైర్యం

నిన్ను కోర్టుకు లాగుతా.. ఎవడితో చెప్పుకొంటావో చెప్పుకో

ట్రాన్స్‌కో జేఈకి వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ బెదిరింపులు

బిల్లు చెల్లించనందుకు విద్యుత్తు కనెక్షన్ తొలగించారని నోటి దురుసు


2లో




## ఇక ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్య... మంత్రి నారా లోకేశ్ చొరవతో 'నో బ్యాగ్ డే'



ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'

వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు

1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వర్తింపు

విద్యార్థులపై పాఠశాల విద్య భారం

తగ్గించడమే లక్ష్యం

నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు


2లో


## వైసీపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్: జగన్



స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా గెలిచారన్న జగన్

ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజ వేయలేదని కితాబు

ఈ విజయాలతో పార్టీకి మరింత ఉత్తేజం వచ్చిందని వెల్లడి


2లో




## నేను కూడా ఘిబ్లీ ట్రెండ్ లోకి ఎంట్రీ ఇచ్చాను

ట్రెండింగ్ లో ఉన్న ఘిబ్లీ స్టయిల్

చాట్ జీపీటీలో ఫేమస్ అవుతున్న ఫీచర్

పలు ఫొటోలను ఘిబ్లీఫైడ్ చేసిన సీఎం చంద్రబాబు


2లో


చాట్ జీపీటీ ఆఫర్ చేస్తున్న ఘిబ్లీ స్టూడియో ఫీచర్ ఇప్పుడు ట్రెండింగ్ అవుతోంది. ప్రముఖులు సైతం ఒక్కొక్కరుగా ఘిబ్లీ సాయంతో తమ ఫొటోలను యానిమే స్టయిల్లోకి మార్చుకుంటున్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే ఘిబ్లీ గ్యాంగ్ లో చేరానని ప్రకటించగా... తాజాగా తాను కూడా ఎంట్రీ ఇచ్చానంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఘిబ్లీ ట్రెండ్ లో చేరుతున్నాను... ఇదిగో నా ఎంట్రీ అంటూ చంద్రబాబు పలు ఫొటోలను పంచుకున్నారు.

## ఎట్టకేలకు ముగిసిన ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణ

2009లో ఓఎంసీ కేసు నమోదు

సుదీర్ఘకాలం పాటు విచారణ జరిపిన సీబీఐ

మే 6న తీర్పు వెలువరించనున్న సీబీఐ కోర్టు

అప్పట్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ ఎట్టకేలకు ముగిసింది. 2009 డిసెంబరు 7న సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో సీబీఐ కోర్టు మే 6న తీర్పు వెలువరించనుంది.





2లో





జిల్లావ్యాప్తంగా 6.61 లక్షల రేషన్ కార్డులు ఉండగా వాటి పరిధిలో 19.38 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 17.32 లక్షల మందికి ఈకేవైసీ ఉండగా 2.05 లక్షల మందికి లేదు. జిల్లాలో ఈకేవైసీ లేని వారి జాబితాలను రేషన్ డీలర్ల వారీగా తహసీల్దార్లు తయారుచేసి వారికి ఇచ్చారు. అయితే ఎవరికైతే ఈకేవైసీ లేదో అటువంటి వారికి ఫోన్లు చేసి పిలుపించుకొని ఈకేవైసీ చేయించుకోమని చెప్పాల్సింది పోయి, అందుకు భిన్నంగా వ్యవహరించడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. కార్డు ఉన్న కుటుంబ సభ్యులందరూ ఆధార్ కార్డులు తీసుకుని రావాలని హుకుం జారీ చేస్తున్నారు. ఒకవైపు అధికారులు ఈకేవైసీ లేని వారు మాత్రమే చేయించుకోవాలని చెప్తున్నా అవేమీ తమకు తెలియదన్నట్లు డీలర్లు వ్యవహరిస్తున్నారు. కొంతమంది పిల్లలు ఇతర ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. అటువంటి వారు ఇక్కడకు రావాలంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని. ఆ విద్యార్థులకు ఈకేవైసీ లేకపోతే రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా చేయించుకునే అవకాశం ఉంది. ఆ వియాన్ని చెప్పాల్సిందిపోయి 'లేదు తప్పనిసరిగా రావాల్సిందే.. లేకుంటే రేషన్ ఆగిపోతుంది' అని డీలర్లు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీంతో కార్డుదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి డీలర్ ఎక్కడ కూర్చుంటే అక్కడకు పరుగులు పెడుతున్నారు. జిల్లాలో ఐదు రోజుల వ్యవధిలో సుమారు 50వేల మంది వరకూ ఈకేవైసీ వేయించుకున్నారని సమాచారం


-మిగతా 2లో


ఒంగోలులోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఇళ్ల వద్ద ఈకేవైసీ చేయిస్తున్న డీలర్

ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేస్తున్న రేషన్ డీలర్లు

లేని వారు చేయించుకోవాలని చెప్తున్నా అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న వైనం

ఆధార్ కార్డులు తీసుకుని కుటుంబ సభ్యులు అందరూ రావాల్సిందేనని స్పష్టం

పిల్లలు దూరాన ఉన్నా తప్పదంటూ హడావుడి

జిల్లావ్యాప్తంగా 2.06 లక్షల మందికి మాత్రమే లేదు

ఆ జాబితాలను డీలర్లకు ఇచ్చిన తహసీల్దార్లు

అయినా మొండిగా వ్యవహరిస్తున్న పరిస్థితి

# ఇక ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్య...
# మంత్రి నారా లోకేశ్ చొరవతో 'నో బ్యాగ్ డే'

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థులపై పాఠశాల విద్య భారాన్ని తగ్గించేందుకు, వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త విధానాన్ని అమలు చేయనుంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ 'నో బ్యాగ్ డే' అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. బడి అంటే బరువైన పుస్తకాలతో నిండిన బ్యాగులు, పరీక్షల భయం అనే ముద్రను చెరిపేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని విద్యార్థులకు చదువును మరింత ఆనందదాయకంగా మార్చేందుకు, నైపుణ్యాలను వెలికితీసేందుకు 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించనున్నారు. పుస్తకాల భారం తగ్గించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు సాంప్రదాయ తరగతులకు బదులుగా అనేక రకాల వినోదాత్మక, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థుల్లో దాగివున్న స ృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం చేస్తారు. నో బ్యాగ్ డే'లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం క్విజ్ పోటీలు: విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు వ ృత్తి విద్యా శిక్షణ: విద్యార్థులకు వివిధ వ ృత్తులపై అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తారు. సెమినార్లు, చర్చలు: సమకాలీన అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించి, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తారు. క్రీడా పోటీలు: విద్యార్థుల్లో శారీరక ధారుడ్యాన్ని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తారు. లలిత కళలు: డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం, న ృత్యం వంటి లలిత కళల్లో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీస్తారు. మాక్ పార్లమెంట్: విద్యార్థులకు రాజకీయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాక్ పార్లమెంట్ నిర్వహిస్తారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకే 'నో బ్యాగ్ డే' కార్యక్రమం. ఇది విద్యార్థులకు ఒక వినూత్న అనుభూతిని అందిస్తుంది. నైపుణ్యాధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వడమే మా లక్ష్యం. 'నో బ్యాగ్ డే' అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది విద్యావ్యవస్థలో ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంగా, సంతోషంగా విద్యను అభ్యసిస్తారని ఆశిద్దాం" అని అన్నారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో అవకతవకలు




**నందవరం నంది పత్రిక మార్చి 28** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ క్రింద 15 పంచాయతీలలో 2023 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు 648 పనులను సంబంధించి 18వ సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదికలో డ్రామా పీడీ వెంకట రమణయ్య పాల్గొన్నారు.ఉపాధి హామీ పనులకు 8,34,74,092 రూపాయలు విడుదలయ్యాయి.మరియు పంచాయతీ రాజ్ శాఖకు 34 పనులు జరిగినట్లుఆ పనులకు సంబంధించి 4,47,19,634 రూపాయలు విడుదల అయినట్లు తెలిపారు.ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు 4 లక్షల 28 వేల 021 రూపాయలు రీకవరీ,31 వేలు పెనాల్టీ విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిడి అల్లీ పీరా,అడిషనల్ పీడీ మాధవి లత, డిఇఓ లోకేశ్వర్,ఎంపీడీవో పుల్లయ్య,ఏపీవో శ్రీనివాసులు,ఈసీ నూర్జహాన్,ఎస్ఆర్పి నాగార్జున, డిఆర్పీలు,ఉపాధి సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వారి అవగాహన సదస్సు

### తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పెంచుకోవాలి,,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 28** పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోట పార్లపల్లి,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎస్ ఎం లింగన్న, ఫీల్డ్ స్టాప్ నాగేష్, శేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు రంజాన్ తోఫా మరియు ఉగాది కిట్ల పంపిణీ!!!!




**నంద్యాల ప్రతినిధి మార్చి 28 (నంది పత్రిక)** స్థానిక నంద్యాల పట్టణంలోని 4వ వార్డు పార్కు రోడ్డులో ఖాదర్ బాషా యూత్ ఆధ్వర్యంలో నిరుపేద హిందూ ముస్లిం మహిళలకు పవిత్ర రంజాన్ మరియు ఉగాది పండగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో దాదాపుగా 200 మంది నిరుపేద మహిళలకు రంజాన్ కిట్లు మరియు ఉగాది కానుకలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబాన్ , నంద్యాలఆత్మీయ స్వఛరేద సేవా సంస్థ అధ్యక్షురాలు స్వాతి మేడం , మాజీ కౌన్సిలర్ రంగప్రసాద్ నాలుగవ వార్డు ఇన్చార్జ్ మజీద్ ,ఖాదర్ బాషా యూత్ అధ్యక్షులు ఖాదర్ బాషా సంఘసేవకురాలు శ్రీమతి వహీదా మేడం హాజరయ్యారు ముఖ్య అతిథి డాక్టర్ బాబన్ మాట్లాడుతూ..ఖాదర్ బాషా యూత్ వారు నిరుపేద హిందూ మరియు ముస్లిం నిరుపేదలకు రంజాన్ కిట్లు మరియు ఉగాది కానుక ఇవ్వడం సంతోషమని, భవిష్యత్తులో ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు . అనంతరం 200 మందికి నిరుపేదలకు రంజాన్ కిట్లు ఉగాది కానుకలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సభ్యులు ఖాదర్ భాష, కలాం షఫీ ఉల్లా, మెహబూబ్ భాష, గౌస్, రఫీ,అన్ను, జైలన్, వలి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గుంటుపల్లి హరి బాబు



**నంద్యాల ప్రతినిధి మార్చి 28 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన మార్కెట్ యార్డ్స్ చైర్మన్ లిస్టులో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా గుంటుపల్లి హరిబాబు కు చోటు కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా నంద్యాల నూతన 17 వ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు వారి బ ృందంతో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, మంత్రివర్యులు ఫరూక్ నాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలియజేస్తూ నాకిచ్చిన పదవిని సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు .. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు , నాయకులు హరిబాబు కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఈకేవైసీ గందరగోళం

**నగరంలో ఇంటి వద్దకే వెళుతున్న డీలర్లు** జిల్లాకేంద్రమైన ఒంగోలులో రేషన్‌కార్డుదారుల ఇంటి సమీపంలోనే డీలర్లు కార్డుదారుల నుంచి ఈకేవైసీ చేయిస్తున్నారు. నిన్నమొన్నటి వరకు ఎక్కడో ఒక చోట కూర్చొని ఆ ప్రాంతానికి చెందిన కార్డుదారులను రైస్ కార్డుతోపాటు ఆధార్ కార్డులు తీసుకొని కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉంటే అందరూ రావాలని చెప్పారు. ఈ విషయం అధికారుల వద్దకు చేరడంతో ఈకేవైసీ ఎవరికైతే లేదో వారి చేతనే వేయించుకోవాలని స్పష్టంగా చెప్పడంతో శుక్రవారం నుంచి డీలర్లు అలాగే ప్రక్రియను చేపట్టారు. ఆ రేషన్ షాపు పరిధిలో ఉండే ఒక బజారులో ఒకచోటకు అక్కడి వారిని పిలిపించుకొని ఈకేవైసీ లేని వారి వద్ద నుంచి వేలిముద్రలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈకేవైసీ లేని కార్డుదారుల జాబితాలను డీలర్లకు ఇచ్చారు. దీంతో తదనుగుణంగా చర్యలు తీసుకున్నారు.

## నేను కూడా ఘిబ్లీ ట్రెండ్ లోకి ఎంట్రీ ఇచ్చాను

కూటమి విజయోత్సవ సభలో తాను, ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్న ఫొటో... తన ఫ్యామిలీ ఫొటో, వరద బాధితుల పరామర్శ ఫొటోను చంద్రబాబు ఘిబ్లీ స్టయిల్లోకి మార్చి, వాటిని సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## ఎట్టకేలకు ముగిసిన ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణ

ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, అలీ ఖాన్, బి.క ృపానందం నిందితులుగా ఉన్నారు. ఈ వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కూడా ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ, ఆమెపై ఉన్న కేసును 2022లో హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసుకు సంబంధించి సీబీఐ 219 మంది సాక్షులను విచారించింది. 3,337 డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకుంది. 2011 డిసెంబరులో సీబీఐ మొదటి చార్జిషీట్ దాఖలు చేసింది. 9 మంది నిందితులపై 4 చార్జిషీట్లు నమోదు చేసింది. లింగారెడ్డి అనే నిందితుడు కేసు విచారణలో ఉండగా మరణించాడు.

## మయన్మార్ భూకంపంలో 182కి పెరిగిన మృతుల సంఖ్య

మయన్మార్ లో ఇవాళ 7.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం విలయం స ృష్టించింది. భారీ భవనాలు సైతం నేలమట్టం అయ్యాయి. మయన్మార్ లో పలు చోట్ల రోడ్లు బీటలు వారాయి. ఒక్కరోజులోనే మూడు వరుస భూకంపాలు ఈ చిన్న దేశాన్ని వణికించాయి. మయన్మార్ లో భూకంపం కారణంగా ఇప్పటివరకు 182 మంది మ ృతి చెందారు. భవనాల శిథిలాల్లో చిక్కుకుని 370 మంది గాయపడ్డారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితుల ద ృష్ట్యా మ ృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అటు, థాయిలాండ్, బంగ్లాదేశ్ లోనూ నేడు భూకంపాలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 7.3గా నమోదైంది.

## ఐఐటీఎంలో తెలుగు హవా..

ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. "వివిధ రకాల ఆన్‌లైన్ కోర్సులు ఐఐటీఎం అందిస్తోంది. కొత్త ఆవిష్కరణలు, అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌లలో ఈ సంస్థ చేపట్టిన నూతన పరిశోధనలు దేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం విజయం పొందాయి. ఇక్కడ తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు" అని సీఎం పేర్కొన్నారు.

## నరకం చూపిస్తా.. నాయాలా!

'నరకం చూపిస్తా.. నాయాలా' అంటూ ప్రభుత్వ ఉద్యోగిపై వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ నోరు పారేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం అక్కువరంలో దువ్వాడ పేరుతో విద్యుత్ కనెక్షన్ ఉంది. అదే ఇంటికి అతని సన్నిహితురాలి పేరుతో మరో కనెక్షన్ ఉంది. శ్రీనివాస్ పేరుతో ఉన్న కనెక్షన్‌కు రూ.56,692 బకాయిలు గడువు తీరినా చెల్లించలేదు. దీంతో ఈ కనెక్షన్‌తో పాటు అదే ఇంటికి అనుబంధంగా ఉన్న కనెక్షన్‌ను అధికారులు శుక్రవారం తాత్కాలికంగా తొలగించారు. విషయం తెలుసుకున్న దువ్వాడ.. టెక్కలి ట్రాన్స్‌కో జేఈకి ఫోన్ చేసి తీవ్రంగా బెదిరించారు. "ఎలా కట్ చేస్తారు.. నా ఇంటికి వచ్చి.. కొంచెమైనా లెక్కలు పత్రాలు ఉన్నాయా? ఒక ఎమ్మెల్సీ ఇంటికి వచ్చి కట్ చేశావంటే నీకు ఎంత ధైర్యమబ్బా? టెక్కలిలోనే ఎన్ని రైస్‌మిల్లులు ఉన్నాయి. దమ్ముంటే వెళ్లి కట్ చేయ్యి. ఎవరితో పెట్టుకుంటున్నావు.. బిల్లు కట్టినా ఎలా కట్ చేస్తావు.. నువ్వు ఏ రైట్స్‌తో కట్ చేశావో చెప్పు. నీపై కంజ్యూమర్ కోర్టుకు వెళ్తా... కోర్టుకి లాగి నీ జీవితం ఈడ్చిఈడ్చి పెడతా. ఎవడితో చెప్పుకొంటావో చెప్పుకో. దువ్వాడ శ్రీనివాస్ ఇంటికి డి. మాధురి పేరున ఉన్న బిల్లు పేమెంట్ జరిగి వారం రోజులైంది. నిన్ను కోర్టుకు లాగుతా. నీకు నరకం చూపుతా. నువ్వు ఏదో తెలుగుదేశం వాడివి అయ్యుండొచ్చు. ఎంత ధైర్యంతో నా ఇంటికి వచ్చావు. నువ్వు పారిపోయేట్లు చేస్తాను చూడు. టెక్కలిలో ఎలా ఉద్యోగం చేస్తావో చూస్తా... నాయాలా' అంటూ దువ్వాడ శ్రీను బెదిరించారు. అనంతరం దువ్వాడ బకాయి మొత్తాన్ని చెల్లించి రశీదును వాట్సాపలో పంపారు. దీనిపై ట్రాన్స్‌కో జేఈ దాసరి మురళీక ృష? మాట్లాడుతూ సర్వీసకు సంబంధించి బిల్లు మొత్తం చెల్లించేశారని, విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించామని తెలిపారు. కాగా, ఎమ్మెల్సీ, జేఈ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ వైరల్‌గా మారింది.

## ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిధిగా హాజరైన మాజీ శాసన మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యేగంగుల బ్రిజేంద్రారెడ్డి



చాగలమర్రిలోని వైఎస్ఆర్సీపీ నాయకులు శ్రీ ముల్లా షబ్బీర్ అహమ్మద్ (చక్రం బీడీ అధినేత)ఏర్పాటు చేసినఇఫ్తార్ విందుకు మాజీ శాసన మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యేగంగుల బ్రిజేంద్రారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ముఖ్యమైన మాసం రంజాన్ ఈ రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరూ పవిత్రంగా ఉపవాసాలతో ఉండి ప్రార్థనలు చేస్తారని వారన్నారు అల్లా దయవల్ల ప్రజలందరూ శాంతి సౌఖ్యంతో అల్లాను వేడుకున్నట్లు తెలిపారు రంజాన్ మాసం ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులందరికీ స్వయంగా వడ్డించారు. అంతకు ముందు అక్కడ చేరుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగులమాజీ ఎమ్మెల్యే గంగుల నానికి భారీ పూలమాలతో స్వాగతం పలికారు వైకాపా సీనియర్ నాయకులు షేక్ బాబూలాల్ ఎంపీపీ వీరభద్రుడు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ విద్యార్థులకు పురుగులు పట్టిన అరటి పండ్లు,,,,

### ఉడకని అన్నం పెడుతున్న,,,,
### మేము పెట్టిందే తినాలని ,,,,
### గొడ్డుకారం సాంబార్,,,,,


**నందవరం పల్లె వెలుగు మార్చి 28** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలోని నందవరం ఎస్సీ బీసీ హాస్టల్ లో విద్యార్థులు చదువుతున్న హాస్టల్లోనే సరైన వసతులు లేక భోజనం లేక ఎవరికి చెప్పుకోవాలని బాధలు పట్టించుకునే నాధుడు లేడు విద్యార్థులు పసికందుల ప్రభుత్వ నుంచి మెనూ భోజనం పెట్టక మా నుంచి వచ్చింది నిధులు ఎక్కడ పెడుతున్నారు అని ప్రశ్నిస్తే నీకెందుకురా నేను పెట్టింది తినాలి అని విద్యార్థులను బెదిరిస్తున్నారు ఒకవైపు పురుగులు పట్టిన అరటి పండ్లు మాకు ఇస్తున్నారు మరోవైపు గొడ్డు కారం పెట్టి సాంబార్ అన్నం తిని స్కూల్ కి పోవాలి అక్కడ ఉపాధ్యాయుడు అడిగిన సమాధానం ఎందుకురా కడుపునొప్పి ఎందుకు వస్తుంది అని అడిగితే మా హాస్టల్ లో పురుగుల అన్నం పురుగుల అరటిపండు నీళ్ల మజ్జిగ వీటితోనే మేము



చదువుకుంటున్నామని హెడ్మాస్టర్ కు ఉపాధ్యాయులకు చెప్తున్నాం అయినా మా బాధలు ఎవరు పట్టించుకోవడం లేదు ఒకపక్క ప్రభుత్వ నుంచి ఎన్నో కోట్ల రూపాయలు సాంఘిక సంక్షేమ తరపున ఖర్చు పెడుతున్నారు వారానికి ఒకసారి అయినా మా దగ్గరకు వచ్చే నాధుడు లేక వార్డెన్ లో ఇష్టానుసారంగా రాజ్యమేలుతున్నారు ఆ రాజ్యమేను మా కడుపులు కొట్టి వాళ్ళ కుటుంబాలు బాగ చూసుకుంటారు మేమేం కర్మ చేసామని విద్యార్థులు గుసగుసలాడుతున్నారు ఇప్పటికైనా సంబంధించి అధికారులు పసిపిల్లల పైన జరిగే ఫుడ్ ఇన్స్పెక్టర్ కానీ సంబంధించిన అధికారులు కానీ మా వైపు చూడాలని విద్యార్థులు కోరారు విద్యార్థి సంఘాలు ఏమో అది చేస్తాం ఇది చేస్తాం ధర్నాలు చేస్తారు వచ్చి చందాలకి పరిమితమైతున్నారు సమస్యలు మాత్రం మురికి కాలువలు పడేస్తున్నారు మండలానికి ఇద్దరు ఎం ఈ ఓ లు ఉన్న



కుర్చీలకే పరిమితం అవుతున్నారు మా వైపు ఒకసారి కానీ చూడలేదు ప్రభుత్వమేమో ఇద్దరినీ మండలానికి నియమించారు



వీళ్ళకి ఇచ్చే జీతం గొర్రెలకు ఇచ్చిన ఒకటే అని విద్యార్థులు కన్నీళ్లు తుడుస్తున్నారు తల్లిదండ్రులేము మమ్మల్ని ఇక్కడ చదువుకోడానికి వదిలిపెడితే ఇక్కడేమో గంజి అన్నం గొడ్డుకారం తిని మేం చదువుకుంటున్న చెప్పితే హాస్టల్లో సంబంధం లేని వ్యక్తులతో మమ్మల్ని భయపెడుతున్నారు మా బాధలు భగవంతుడు తెలుసు పుస్తకానికి తెలుసు ఇప్పటికైనా అధికారులు మాకు జరిగిన అన్యాయం ఇంకొకరికి జరగకూడదని విద్యార్థులు సమస్యలు తెలిపారు

## మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**డోన్, పల్లె వెలుగు మార్చి 28** పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలో ఎం ఎస్ ఆర్ ఆఫీస్ నందు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు కార్యక్రమానికి డోన్ ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి,నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లిఖార్జున, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ కుమార్ రెడ్డి, అజీజ్, నజీర్ , డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టిడిపి మైనారిటీ అధ్యక్షులు మస్తాన్,సలామ్, షాషా, ఖాజా, గుల్షన్,జలీల్ , రఫీ, భాష, దస్తగిరి , నూర్ భాష, సుల్తాన్, ఇబ్రహీం, ఖాసీం, హసన్ ఖాన్, డౌల,నభి మరియు టిడిపి నాయకులు హాజరయ్యారు.

# నంద్యాలలో కొత్త మలబార్ గోల్డ్ - డైమండ్స్ షోరూంను ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్








**నంద్యాల ప్రతినిధి:- మార్చి 28 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ షోరూమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆభరణాల వ్యాపారిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్, తమ కొత్త షోరూమును నంద్యాల శ్రీనివాస్ నగర్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . 3,500 చదరపు అడుగుల విస్తీర?ంలో అదుతేంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూమ్, విభిన్న డిజైన్లు మరియు శైలులతో తయారుచేసిన అదుతేమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుందని . ఈ శుభసందరరేగా, 06వ ఏప్రిల్ 2025 తేదీ వరకు, ప్రత్యేక ఆఫర్లు అందిస్తుందని , వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా అందుకుంటారన్నారు (షరతులు వర్తిస్తాయన్నారు) . భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించాలనే మలబార్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్, తమ ప్రస్థానంలో మరొక ముందడుగును వేసిందన్నారు . నంద్యాలలో ప్రారంభించిన ఈ షోరూమ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మలబార్ బ్రాండ్ యొక్క 18 వ అవుట్లెట్, మరియు ఈ ప్రాంతంలో మలబార్ ఉనికిని మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందనే మంత్రి ఫరూక్ తెలిపారు . అనంతరం వినియోగదారులు కొనుగోలు చేసిన బంగారు ఆభరణాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా కొనుగోలుదారులకు అందించడం జరిగింది. నంద్యాల, మార్చి 28, 2025: బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపారగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, తమ కొత్త షోరూమును నంద్యాల శ్రీనివాస్ నగర్లో సగర్వంగా ప్రారంభించింది. 3.500 చదరపు అడుగుల విస్తీర?ంలో అదుతేంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూమ్, విభిన్న డిజైన్లు మరియు శైలులతో తయారుచేసిన అదుతేమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. ఈ శు భసందరరేగా, 06వ ఏప్రిల్ 2025 తేదీ వరకు, ప్రత్యేక ఆఫర్లు అందిస్తుంది. వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా అందుకుంటారు. (నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి) అసాధారణమైన హస్తకళలను మరియు అసమాన సేవలను అందిస్తూ, భారతదేశంలో తమ ఉనికిని మరించి విస్తరించాలనే మలబార్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్, తమ ప్రస్థానంలో మరొక ముందడుగును సూచిస్తుంది. సంద్యాలలో ప్రారంభించిన ఈ షోరూమ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మలబార్ బ్రాండ్ యొక్క 18వ అవుట్లెట్, మరియు ఈ ప్రాంతంలో మలబార్ ఉనికిని మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ జస్టిస్, మైనారిటీ సంక్షేమ మంత్రివర్యులు, శ్రీ ఎన్. ఎమ్. డి ఫరూక్ ఈ షోరూమును ప్రారంభించగా, ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ ఎన్.ఎమ్.డి ఫయాజ్ , నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాని కార్యదర్శి శ్రీ ఎన్. ఎమ్.డి ఫిరోజ్ , మరియు మేనేజ్మెంట్ టీమ్ సభ్యులు, శ్రీ సిరాజ్ పికె రిటైల్ హెడ్ రెస్ట్ అఫ్ ఇండియా మలబార్ గోల్డ్ డైమండ్స్, శ్రీ నిఖిల్ చంద్రన్ ఆంధ్రప్రదేశ్ జోనల్ హెడ్ మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్, శ్రీ సాయిజ్ , మలబార్ గోల్డ్ %ద% డైమెండ్స్ కర్నూల్ షోరూం హెడ్, శ్రీ మాయీజ్ మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ నంద్యాల షోరూం హెడీ వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతదేశం, మిడిల్ ఈస్ట్, యూఎసి, యూకే, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాలలో 380కి పైగా షోరూములను నిర్వహిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉనికితో, విస్తృత శ్రేణి ఆభరణాల సేకరణలతో, అసాధారణ నాణ్యత మరియు కస్టమర్-సెంట్రిక్ విధానాలతో మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. తమ బ్రాండ్ ఉనికిని మరింత బలోపేతం చేస్తూ. ఈ మార్చిలో భారతదేశం అంతటా 12. కొత్త షోరూమ్లను ప్రారంభిస్తూ మరింత విస్తరించడం ద్వారా, వినియోగదారులకు ప్రీమియం ఆభరణాలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది. వివిధ భాషలు మాట్లాడే 26 దేశాలకు చెందిన 22,000 మంది ఉద్యోగులతో, అంకితభావంతో కూడిన మేనేజ్మెంట్ బ ృందం మద్దతుతో, ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా సంత ృప్తి చెందిన కస్టమర్లకు సేవలందించింది. మలబార్ బ్రాండ్. విభిన్న అభిరుచులు మరియు వివిధ సందరాలేకు అనుగుణంగా అదుతేంగా రూపొందించిన బంగారం, వి్రజం, ప్లాటినం మరియు రత్నాభరణాల విస్త ృత సేకరణలు ఈ కొత్త షోరూములో లభిస్తాయి. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే సాంప్రదాయ డిజైన్ల నుండి ఆధునిక సమకాలీన శైలుల వరకు, విభిన్న ప్రాధాన్యతలతో కూడిన ఆభరణాలను ఈ షోరూము అందిస్తుంది. ఈ చిరస్మరణీయ సందరాన్నే గుర్తు చేస్తూ మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎంపీ అహ్మద్ ఒక ప్రకటనలో ఇలా అన్నారు సుసంపన్న వారసత్వం మరియు అందమైన దేవాలయాలకు ప్రసిద్ధి చెందిన నంద్యాల పట్టణంలో మా కొత్త షోరూమ్ లో ప్రారంభించినందుకు మేము సంతోషిస్తున్నాము మా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంక్లిష్టత మరియు హస్తకళ నైపుణ్యం ప్రతిబింబించే ఆభరణాలను సృష్టించడం పట్ల మేము గర్విస్తున్నాము నాణ్యత నైతిక వ్యాపారం పద్ధతులు మరియు కస్టమర్ల సంత ృప్తి పట్ల అచించనమైన నిబద్ధతతో నంద్యాల శ్రీనివాస్ నగర్ షోరూం అసాధారణ సేకరణను అందించడానికి మరియు నంద్యాల పట్టణ ప్రజలకు ప్రీమియం షాపింగ్ అనుభూతిని అందించడానికి ఎదురుచూస్తున్నాము. కస్టమర్లు పరిపూర?మైన షాపింగ్ అనుభూతిని అందించడానికి షోరూం రూపొందించబడింది సొగసైన ఆభరణాలను ప్రదర్శిస్తూ , కస్టమర్లు వారికి నచ్చిన పరిపూర?మైన ఆభరణాలను ఎంచుకోవడంలో మార్గ నిర్దేశం చేయడానికి అత్యుత్తమ శిక్షణ పొందిన బ ృందం సహాయపడుతుంది ప్రపంచంలోని ఆభరణాల ప్రేమికులందరూ అత్యంత ఇష్టపడే ఆభరణాల వ్యాపారిగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎదగాలని ద ృక్పథాన్ని ఈ షోరూం ప్రారంభం నొక్కి చెబుతోంది సహజ శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తూ సంప్రదాయ హస్తకళలను ఆధునిక ఆవిష్కరణలతో కలిపి కాలాతీతమైన ఆభరణాలను స ృష్టిస్తుంది.

**మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి:-** 1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ భారతదేశంలో వైవిధ్య భరితమైన వ్యాపార సమ్మేళనాలు కలిగిన ప్రముఖ వ్యాపార సంస్థ మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన భాగం 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్ తో ప్రపంచవ్యాప్తంగా ఆరవ అతిపెద్ద ఆభరణాల రిటైల్ గా మలబార్ ప్రఖ్యాతిగాంచింది మరియు డిలైట్ లక్సరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుంది. భారతదేశం మిడిల్ ఈస్ట్ యుఎస్ఏ యూకే కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాలలో 380 కి పైగా షో రూమ్లను మలబార్ బ్రాండ్ నిర్వహిస్తుంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంది. పర్యావరణ సామాజిక మరియు పాలన (%జూ+%) సూత్రాల పట్ల మల్బార్ గ్రూప్ బలమైన ప్రాథమిక నిబద్ధతను కలిగి ఉన్నది మలబార్ గ్రూప్ తన లాభంలో 5% %జూ=% కార్యకలాపాలకు కేటాయిస్తుంది బాధ్యత మరియు స్థిరమైన వ్యాపార సూత్రాలను తమ ప్రధాన వ్యాపారానికి అనుసంధానిస్తూ ఆరోగ్యము గ ృహనిర్మాణము ఆకలి లేని ప్రపంచం విద్య పర్యావరణం మరియు మహిళ సాధికారత మొదలకు సామాజిక సేవా కార్యక్రమాల పట్ల మలబార్ గ్రూప్ ముఖ్యంగా ద ృష్టి సారిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మేనేజ్మెంట్ %ద% టీమ్ సభ్యులు, శ్రీ సిరాజ్ పికె , రిటైల్ హెడ్ రెస్ట్ అఫ్ ఇండియా మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ నిఖిల్ చంద్రన్ , ఆంధ్రప్రదేశ్ జోనల్ హెడ్ మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ ఫయిజ్ , మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ కర్నూల్ షోరూం హెడ్ మాయీజ్ , మలబార్ గోల్డ్ %ద% డైమండ్స్ నంద్యాల షోరూం హెడ్ వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.









## చిత్తశుద్ధితో పనిచేస్తే ఏ కార్యక్రమమే విజయవంతం అవుతుంది :

### కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 28, పల్లె వెలుగు** సమన్వయం, పర్యవేక్షణ ఉండి చిత్తశుద్ధితో పనిచేస్తే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుంది. సమీక్ష సమావేశాలకు పూర్తి తాజా సమాచారంతో అధికారులు హాజరు కావాలి కేంద్ర ఉక్క, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ. శుక్రవారం స్థానిక విష? ఇంజనీరింగ్ కళాశాల ఆవరణ ఆడిటోరియంలో కేంద్ర ఉక్క, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జిల్లా అభివ ృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సమన్వయం, పర్యవేక్షణతో అధికారులు అంకితభావంతో పనిచేస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో పేదలకు చేరుతాయన్నారు. ముందుగా శాఖల వారీగా సమావేశానికి హాజరైన జిల్లా అధికారుల వివరాలు తెలుసుకున్నారు. కొంతమంది జిల్లా అధికారులు హాజరు కాకపోవడం మరియు కొంతమంది జిల్లా అధికారుల తరఫున వారి ప్రతినిధులను పంపడం పట్ల కొంత అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్షించే సమావేశాలకు జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, కుదరకపోతే ముందస్తుగా జిల్లా కలెక్టర్ వారు అనుమతి తీసుకోవాలన్నారు. 35 శాఖల ద్వారా వివిధ రకాల 92 కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్నాయన్నారు. ఆయా పథకాల ప్రగతిని సమీక్షించాలంటే జిల్లా స్థాయి అధికారులు ఉంటేనే బాధ్యతాయుతమైన సమీక్ష ను నిర్వహించుకోగలుగుతామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కలిసి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అధికారులు వారి వ్యక్తిగతంగా ఇష్టానుసారం నిర?యాలు తీసుకోకుండా ప్రోటోకాల్ ప్రకారం నిబంధన మేరకు పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రగతి గురించి స్థానిక ప్రజాప్రతినిధులకు వివరించాలన్నారు. జిల్లాలో పథకాల అమల్లో భాగంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సమాచారాన్ని కూడా శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల కార్యాలయాలకు విధిగా తెలియజేయాలన్నారు. దిశ కమిటీ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకోవాల్సి ఉంటుందని, దీనిలో భాగంగా రెండో విడతగా ఏప్రిల్ నెలాఖరులోగా దిశ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆ సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. దిశా కమిటీ సమావేశం రోజువారీ జరిగే సమావేశం కాదని ఈ సమావేశంలో శాఖల వారీగా ప్రభుత్వ పథకాల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఏమైనా సమస్యలుంటే నా ద ృష్టికి తీసుకురావచ్చు అని ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. జిల్లా కలెక్టర్ చదలవాడి నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందరరేగా గ ృహ నిర్మాణ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్ శాఖలకు సంబంధించి చేపట్టిన పనులు ప్రగతి, ఖర్చు వివరాలను అధికారుల ద్వారా వివరణ కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఈఓ ఇ.నారాయణ, డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, గ్రామ, వార్డు సచివాల అధికారి పై దోసిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు




## శ్రీరాముడి పట్టాభిషేకాన్ని ఆపి, వనవాసానికి పంపి -రామాయణంలో ముఖ్యమైన ఘట్టానికి కారణమైన వ్యక్తి మంథర.



**మంత్రాలయం మార్చి28 (పల్లె వెలుగు ప్రతినిధి)** ఎక్కడ పుట్టిందో, ఎక్కడ పెరిగిందో ఎవరికీ తెలియదు. కానీ కైకేయి పుట్టింటి నుంచి ఆమెతో పాటు దాసిగా అయోధ్యలో దశరథుడి ఇంట అడుగు పెట్టింది. నిజానికి రామాయణంలో మంథర ఒక చిన్నపాత్ర. కానీ రామాయణ కావ్యాన్ని మలుపు తిప్పిన పాత్రగా మిక్కిలి ప్రసిద్ధి పొందింది. నిజానికి రాముడికి పట్టాభిషేకం జరిగితే రామాయణం ఎంతో కాలం సాగేది కాదు కావచ్చు. అల జరగకుండా చేయటానికి ఈశ్వర సంకల్పంగా వచ్చిన పాత్ర మంథర. మంథర గురించిన పూర్తి వివరాలు వాల్మీకి మహర్షి చెప్పలేదు. అయితే మహాభారతంలో మంథర గత జన్మ తాలుక కొంత సమాచారం దొరుకుతుంది. రాముడికి పట్టాభిషేకం జరుగుతుంది అని తెలుసుకున్న మంథర స్వాభావికమైన అసూయతో, తన యజమానురాలు కైకేయి పై ఉన్న అభిమానంతో కైక మనసులో లేని ఆలోచన చొప్పించి రాముడి పట్టాభిషేకం జరగకుండా చేసింది. శ్రీరాముడిని అడవుల పాలు చేసి చివరకి రావణుడి వధకు పరోక్షంగా కారణం అయింది. కైకతో మిక్కిలి చనువుగా మెలుగుతూ, కైకకు అవసరం వచ్చినప్పుడు సలహాలనిస్తూ, తన మాటను నెగ్గించుకునే స్థాయికి ఎదిగింది. రామునికి పద్నాలుగేళ్లపాటు అవరణ్య వాసానికి పంపడం మంథర మనోవాంఛితం ఏమీ కాదు. తలచుకుంటే ఇంకా ఎక్కువ కాలమే రాముడు అడవుల్లో ఉండేలా చేయగలదు. కానీ, అరణ్య వాసం పద్నాలుగేళ్ల పాటే ఉండేలా చూడమని కైకకు ఎందుకని సలహా ఇచ్చిందంటే. త్రేతాయుగంలో ఆస్తికి హక్కుకాలం పద్నాలుగు సంవత్సరాలు. అంటే నియమిత కాలం పాటు అస్తి లేదా అధికారానికి ఎవరైనా దూరం అయితే, ఇక దాని మీద శాశ్వతంగా హక్కును కోల్పోతారన్నమాట. బహుశ ఈ కారణం చేతనే మంథర కైక చేత అలా చెప్పించి ఉండవచ్చు. ఇలా మంథర శ్రీరామ వనవాసానికి ప్రథమ సోపానాలను నిర్మించి, రామావతార ప్రాశస్త్యానికి చేదోడు వాదోడైంది.

## ఒక్కసారి కోడి జన్మ ఎత్తిన తర్వాత. మనిషి బారిన పడితే కూరో వేపుడో పకోడో అయిపోవడం కన్ ఫాం.



**మంత్రాలయం మార్చి 28 (పల్లె వెలుగు ప్రతినిధి)** ఏదైనా జంతువు బారిన పడితే లైవ్ లోనే వాటికి ఫుడ్ అయిపోవడం తప్పదనే సంగతి తెలిసిందే! అయితే అమెరికాలోని కొన్ని టర్కీ కోళ్లకు మాత్రం ఆ పరిస్థితి రాదు! ఇవి జీవించినంత కాలం హాయిగా ఉండొచ్చు!అవును అమెరికాలో టర్కీ కోళ్లను క్షమించి వదిలేసే పద్ధతి ఒకటుంది. దీన్ని ఆ దేశ అధ్యక్షులు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వైట్ హౌస్ లో థాంక్స్ గివింగ్ డే సందరరేగా రెండు టర్కీ కోళ్లను క్షమించారు.వీటి పేర్లు పీచ్, బ్లూసమ్. దీని వెనుక ఓ ఆసక్తికర నేపథ్యం ఉంది. అమెరికా సివిల్ వార్ సమయంలో అబ్రహాం లింకన్ కుమారుడు టాడ్ ఓ కోరిక కోరాడట. ఇందులో భాగంగా.. జాక్ అనే టర్కీ కోడిని వదిలి పెట్టాలని తండ్రిని అభ్యర్థించారట. అందుకు అబ్రహాం లింకన్ సరే అన్నారని. ఈ ఘటన 1863లో జరిగిందని చెబుతారు. ఈ విషయాన్ని 1865లో నోహ్ బ్రూక్స్ అనే రిపోర్టర్ బయటపెట్టారు. దీంతో నాటినుంచి వైట్ హౌస్లో ఈసంప్రదాయం మొదలైంది. అయితే ప్రస్తుతం జరుగుతున్న టర్కీ క్షమాపణ కార్యక్రమం మాత్రం 1947లో ట్రూమన్ సమయంలో రూపుదిద్దుకొందనీ చెబుతుంటారు. దీనిని 1989లో జార్జ్ హెచ్ డబ్ల్యూ బుష్ అధికారిక సంప్రదాయంగా గుర్తింపు నిచ్చారని.ఈ సందరరేగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని అంటారు. ఇందులో భాగంగా.తాను ఈ 'టాం' టర్కీకి హామీ ఇస్తున్నాను. ఈకోడి ఎవరి డిన్నర్ టెబుల్ పైనా జీవితాన్ని ముగించనక్కరలేదు. ఇప్పటి నుంచి దీనికి అధ్యక్షుడి క్షమాభిక్ష లభించింది. ఫలితంగా జీవితాన్ని ఫామ్మ్ లోనే గడపొచ్చు అని నాడు జార్జ్ హెచ్ డబ్ల్యూ బుష్ పేర్కొన్నారని అంటారు.

దీంతో నాటి నుంచి అగ్రరాజ్యం అమెరికాకు చెందిన ప్రతీ అధ్యక్షుడు ఏటా ఒకటి లేదా రెండు కోళ్లకు ఇలా క్షమాభిక్ష ప్రసాదీస్తారు. ఈ నేపథ్యంలో బైడెన్ గత ఏడాది బెల్, లిబర్టీ అనే వాటికి క్షమాభిక్ష ప్రసాదించగా.. తాజాగా పీచ్, బ్లూసమ్ అనే టర్కీ కోళ్లకు క్షమాభిక్ష ప్రసాధించారు.

## ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల అక్రమ అడ్మిషన్లు, ఫీజుల దోపిడి ని అరికట్టాలి.

### -అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి.

**మంత్రాలయం మార్చి28 (పల్లె వెలుగు ప్రతినిధి)** ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఏఐఎస్ఎఫ్ నాయకులను దురాషేలాడం సిగ్గుచేటు. ఆర్ఐఓను తొలగించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం. ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అవినీతి,ఆక్రమాలకు పాల్పడుతున్నఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి, కర్నూలు ఆర్ఐఓ గురువయ్య శెట్టిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.థామస్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మంత్రాలయం జగ్జీవన్ రావు సర్కిల్ నందు ధర్నా నిర్వహించారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రంగురంగుల కరపత్రాలు, భారీహోర్డింగ్ లు పెట్టి ప్రచారాలు,ప్రసారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెడుతున్నారని, అడ్మిషన్ ముందు ఒక ఫీజు, అడ్మిషన్ తర్వాత ఇంకొక ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నిటినీ అరికట్టాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారి, ఆర్ఐఓ నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరిస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి, వాటి వైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉందని అన్నారు. గురువయ్య శెట్టి ఆర్ఐవో బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు స్పందించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓను వెంటనే సస్పెండ్ చేసి, ఆయన అవినీతి అక్రమాలపై సిబిఐ, సిఐడి లతో విచారణ జరిపించి, ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని, ఫీజుల దోపిడీని నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.అనంతరం ఆర్ఐఓ గురువయ్య శెట్టి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కోశాధికారి వీరేష్ శేఖర్, నాయకులు శివ, రవి. రాజు మహేంద్ర భాస్కర్ నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.



## పురాణాల్లోని ముఖ్య ఘట్టాలు.

మంత్రాలయం మార్చి28(పల్లె వెలుగు ప్రతినిధి)ఎడమ నుండి కుడికి, పైనుండి కిందికి వ్యాసుడు, గొడ్డలితో పరశురాముడు, అంజలి ముద్రలో హనుమంతుడు, మార్కండేయుని రక్షిస్తున్న శివుడు, ఇండోనేసియా తోలుబొమ్మ రూపంలో కృపాచార్యుడు,ఇండోనేసియా తోలుబొమ్మరూపంలో విభీషణుడు నారాయణ అస్త్రాన్ని సంధిస్తున్న అశ్వత్థామ, ఛద్మవేషంలో ఉన్న ఇంద్రునితో బలి చక్రవర్తి చిరంజీవులంటే చావులేని వారని అర్థం. అశ్వత్థామ: ద్రోణాచార్యుని కుమారుడు. కురుక్షేత్ర యుద్ధం తరువాత కౌరవ పక్షాన మిగిలిన అతి కొద్దిమందిలో ఇతనొకడు. నిద్రిస్తున్న ఉపపాండవులను గొంతుకలు కోసి చంపాడు. ఆ కారణంగా, ఒళ్ళంతా వ్రణాలతో చావు లేకుండా చిరంజీవిగా జీవించమని శ్రీకృషు?డు అతన్ని శపించాడు. బలి: ముల్లోకాలనూ జయించిన దానవ చక్రవర్తి. ప్రహ్లాదుని మనుమడు. విరోచనుని కుమారుడు. పౌరాణిక గాథల్లో మహా దాతలుగా ప్రసిద్ధికెక్కిన ముగ్గురు బలి,శిబి,ధధీచిలలో ఒకడు. వామనావతారంలో వచ్చిన విష?మూర్తి మూడడుగుల నేలను అతనినుండి దానంగా పొంది, రెండు అడుగులతో యావద్విశ్వాన్నీ ఆక్రమించి, మూడో అడుగు ఎక్కడ పెట్టమని అడగ్గా, తనతలను చూపించాడు. త్రివిక్రముడైన వామనుడు అతన్నిపాతళానికి తొక్కేసాడు. హనుమంతుడు: అత్యంత ప్రసిద్ధుడైనచిరంజీవి. బ్రహ్మచారి. రామకార్యం కోసం లంకకు లంఘించి, సీత జాడ కనుక్కున్న పరోపకారి. హనుమతుడు చేసిన ఉపకారానికి రాముడిచ్చిన బహుమానం ఆత్మీయమైన కౌగిలింత. రాముణి? తన గుండెలో దాచుకున్నవాడు, రాముడి గుండెలో ఒదిగిన వాడుహనుమంతుడు. విభీషణుడు: రావణాసురుని తమ్ముడు. అపహరించి తెచ్చిన సీతను తిరిగి రామునికి అప్పగించమని అన్నకు సలహా ఇచ్చాడు. ఆతరువాత అన్నను వీడి, రామునివద్ద శరణు పొందాడు. అతను చిరంజీవి కాదుగానీ దాదాపుగా చిరంజీవి. కల్పాంతము వరకూ చిరంజీవిగా ఉండే వరం పొందాడు. కృపుడు: కౌరవ పాండవుల కుల గురువు. ద్రోణుని బావమరది. కురుక్షేత్ర యుద్ధంలో బ్రతికి బట్టకట్టిన అతి కొద్ది కౌరవ పక్ష యోధుల్లో మేనల్లుడు అశ్వత్థామతో పాటు కృపుడు ఒకడు. పరశురాముడు: విష?మూర్తి అవతారం. జమదగ్ని కొడుకు. తండ్రి ఆజ్ఞ మేరకు తల్లిని చంపి మళ్ళీ ఆమెను బతికించమని వరంగా కోరుకున్నవాడు. తన తండ్రిని క్షత్రియుడైనకార్తవీర్యార్జునుడు వధించినందుకు ప్రతిగా యావత్తు క్షత్రియ జాతిపై 21 మార్లు దండెత్తి వారిని వధించాడు. వ్యాసుడు: భారత, భాగవత గ్రంథాలను రచించాడు. భారత దేశంలో వివిధ భాషల్లో ఉన్న భారత భాగవత గ్రంథాలకు ఈతని రచనలే మూలం. వశిష్టుని మునిమనుమడు, శక్తి మహర్షి మనుమడు, పరాశరుని కుమారుడు. భీష్మునికి వరుసకు అన్న. ఈఏడుగురు చిరంజీవులని పురాణాలు చెపుతున్నాయి.ఈఏడుగురితో పాటు మరొక చిరంజీవి యైన మార్కండేయుని కూడా కలిపి అష్ట చిరంజీవులని కూడా అంటారు. మార్కండేయుడు శివుని అనుగ్రహాన చిరంజీవి అయ్యాడు. శ్రీకృష?ని శాపము వలన అశ్వత్థాముడు వామనానుగ్రహమువలన బలిచక్రవర్తి లోకహితముకై వ్యాసుడు శ్రీరామభక్తితో హనుమంతుడు రామానుగ్రహమువలన విభీషణుడు విచిత్రజన్మము వలన కృపుడు ఉత్కృష్ట తపోధనుడైన పరశురాముడు సప్తచిరంజీవులైరి వీరికి ఉత్తరమున శివానుగ్రహముచే కల్పంజయుడైన మార్కండేయుని ప్రతినిత్యం తలచుకొన్న సర్వవ్యాధి వివర్జితులై శతాయుష్మంతు లౌతారు.

## కమనీయ రమనీయంగా శివపార్వతుల కళ్యాణం



దొర్నిపాడు మార్చ్ 28 పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో గల అన్నపూర? సమేత కాశీ విశ్వేశ్వర దేవాలయం నందు ఉగాది పండుగను పురస్కరించుకొని నూతన ఉత్సవ కళ్యాణ శివపార్వతుల విగ్రహాలకు గురువారం రాత్రి కమనీయరమనీయంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని బాచిరెడ్డి బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో పురోహితులు దోర్నాల ప్రసాద్ శర్మ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి శివాలయం నందు భజన కార్యక్రమం తో పాటు మహాన్యాస ఏకాదశి రుద్రాభిషేకం అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని జరిపించామన్నారు ,భక్తులకు రాత్రిఅల్పాహారం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఉదయం శివపార్వతుల విగ్రహాలతో గ్రామోత్సవం ,అన్నదాన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



## గృహ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ

### డోన్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. నాగేంద్ర

పల్లె వెలుగు మార్చి 28 ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు మునుపు రూ.2000 ఇప్పుడు 50% రాయితీతో రూ. 1000 మాత్రమే వినియోగదారులు ఈ సువర? అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఈ అవకాశం మార్చ్, 1 నుండి జూన్ 30 వరకు మాత్రమే గూగుల్ లో %ూూూణజూ% వెబ్ సైట్ ఓపెన్ చేయగానే మనకు వాలంటరీ అడిషనల్ లోడ్ కనిపిస్తుంది. దాని పై క్లిక్ చేసి అదనపు లోడ్ ను చెల్లించవచ్చు.గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50% రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ వారు తెలిపారు. మార్చి 1 నుండి జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు, %ూూూణజూ% వెబ్ సైట్ లో గాని లేదా విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు 2000 రూపాయలు కట్టవలెను కానీ ఈ స్కీం కింద 1000 రూపాయల కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్ లో మార్పు ఉండదు కిలోవాటుకు 200 రూపాయలు కట్టవలెను. గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహోపకరణాల వినియోగాన్ని అంచనా వేసి లోడుల కిలోవాట్ లలో లెక్కిస్తారు. అ మేరకు డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్ తో కనెక్షన్ తీసుకుంటే డెవలప్మెంట్ చార్జెస్ రూ.2000 సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 చెల్లించాలి అదే రెండు కిలో వాట్ కు డెవలప్మెంట్ ఛార్జెస్ రూ.4000 కట్టాలి. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ, మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు, నగరంలో మూడు కిలోవాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబంధిత ఏఈ లు,లైన్ మెన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్ పరివర్తకాలు ఏర్పాటు చేస్తారు కాగా... ఎక్కువ వినియోగం ఉన్నవారు సైతం తక్కువకు అనుమతి తీసుకోవడంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి తరచూ ట్రిప్ కావడం, లో వోల్టేజ్ సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50% రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ చార్జీలు ఒక కిలో వాట్ కు రూ.1000 కట్టితే సరిపోతుంది.ఈ సౌకర్యాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని తెలిపారు.పాత కనెక్షన్లకు ఎంతో ఉపయోగం.కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడు తో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు .



ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డెవలప్మెంట్ చార్జెస్ లో 50% రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర?యం తీసుకుంది. కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగింది.

## నీటి విలువ తెలుసుకో ఓ మానవా మేలుకో




సిరివెళ్ల(పల్లె వెలుగు నీటి విలువ తెలుసుకో నీటిని వృథా చేసి కరువు రక్కసిని ఆహ్వానించవద్దు భూగరరే నిండా నీటిని నింపండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండినీటి పొదుపు కోసం వేయండి ఓ అడుగు భవిష్యత్తు తరాలకు అదే ఓ ముందడుగు నీటి పొదుపునకు భగీరథ ప్రయత్నం చేస్తే ఆకాశ గంగ ఉబుకుతుంది నేల నుంచి జలంతో జనం కళ కళ జలం లేకుంటే విలవిల పల్లె,పట్నం కదలాలి నీటి పొదుపుకోసం నేడు పంచభక్ష్య పరమాన్నాలకేంటి తొందర ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టు ముందర ..,కవి మాబు బాషా ,తెలుగు పండితులు

## రైలు కింద పడి ఆత్మహత్య బాలు స్టూడియో యజమాని



రాజంపేట పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 2 8 రాజంపేట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న బాలు స్టూడియో యజమాని ఓలేటి రామాంజనేయులు (29).. మృతుడు పుల్లంపేట మండలం బావికాడపల్లి చెందిన వ్యక్తిగా గుర్తింపు.. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు..

## కర్నూల్ నగరంలోని లోటస్,సన్ రైస్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



### నోడల్ అధికారిడాక్టర్. రఘు

కర్నూలు పల్లె వెలుగు.......జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలమేరకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారిడాక్టర్. రఘు కర్నూల్ నగరంలోని లోటస్,సన్ రైస్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్ట్రేషన్,రెన్యువల్ కు సంబంధించిన ధ్రువపత్రాలను మరియు రేఫెరల్ స్లిప్స్ ను పరిశీలించినారు, అనంతరం స్కానింగ్ సెంటర్లలో మిషన్ల రిజిస్టర్ లో నమోదు, వాటి వరుస సంఖ్య, తయారీ కంపెనీ ల పేర్లను సరిపోల్చి చూశారు,వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలకు అనుగుణంగా స్కానింగ్ నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, స్కానింగ్ సెంటర్ల తనిఖీలో భాగంగా లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని తెలిపారు,స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ యొక్క వివరాలను ఫారం ఎఫ్ లో ఇంటి పేరుతో రాయాలని ,మొదటి కాన్పు ,రెండవ కాన్పు ఆడ,మగ ,వయస్సు, రాయాలని అన్నారు. ఫారం ఎఫ్ లు ప్రతి నెల 5 వ తేదీ లోపు ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు, స్కానింగ్ నివేదికలను రెండు సంవత్సరములు వరకు భద్రపరచుకోవాలని తెలిపారు, స్కానింగ్ కేంద్రాల్లో పనిచేసే సహాయ సిబ్బంది విద్యార్హతలు పరిశీలించినారు.పిసిపిఎన్డిటి యాక్ట్ కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,ఇప్పటికే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నవారు కాలపరిమితి లోపల రెన్యూవల్ చేయించాలని తెలిపారుఆసుపత్రిలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమనే పోస్టర్ లను కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సంబంధిత ప్రైవేటు నర్సింగ్ హోం యజమానులు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## 30,31 తేదీలు రిజిస్ట్రేషన్ కార్యాలయము యధావిధి

నంద్యాల ప్రతినిధి. మార్చి 28 . పల్లె వెలుగు ): రిజిస్ట్రేషన్ శాఖ ఐజి ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 30- ఉగాది మరియు 31- రంజాన్ సెలవు దినములలో రిజిస్ట్రేషన్ కార్యాలయము యధావిధిగా పని చేయును. ఈ అవకాశం ప్రజలు వినియోగించు కావలసినది నంద్యాల సబ్ రిజిష్టర్ సిబ్బంది కోరారు.

## తెలుగు సాహితీకారుల్లో అగ్రగణ్యుడు సరస్వతీ పుత్ర పద్మశ్రీ మహాకవి పుట్టపర్తి నారాయణచార్యులు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు....తెలుగు సాహితీకారుల్లో అగ్రగణ్యుడు సరస్వతీ పుత్ర పద్మశ్రీ మహాకవి పుట్టపర్తి నారాయణచార్యులు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందరరేగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు లక్ష్మిదేవి, శ్రీనివాసాచార్యులు అనే పుణ్య దంపతులకు 1914 మార్చి 28న అనంతపురం వద్ద గల చియ్యేడు అనే గ్రామంలో జన్మించారన్నారు. పుట్టపర్తిలో వీరి పూర్వీకులు నివసించడం చేత పుట్టపర్తి వీరి ఇంటి పేరు అయిందన్నారు... వీరు చిన్నతనంలోనే రామాయణ, భాగవత, భారత ఇతిహాసాలను ఔపోసన పట్టార న్నారు.. ఆయన 140 పైగా గ్రంథాలు రచించారన్నారు. అందులో నవలలు, నాటకాలు, కావ్యాలు, సాహిత్య విమర్శనము, చారిత్రక రచనలు మొదలైనవి ఉన్నాయన్నారు. సంగీతం, సాహిత్యం, నాట్యంలో సుప్రసిద్ధులైన పుట్టపర్తి 14 భాషలలో పాండిత్యం సంపాదించి ఎన్నో నవలలు, నాటకాలు, కావ్యాలు రాసి సాహితీశిఖరంగా నిలిచారన్నారు... తెలుగులో పుట్టపర్తి నారాయణాచార్యులు రాసిన "శివతాండవం" అతనికి ఎనలేని కీర్తి ప్రతిష'లు తెచ్చిపెట్టిందన్నారు... దీనిని అనేకమంది పండితులు ఆధునిక మహా కావ్యం గా అభివరి?స్తారన్నారు..విజయనగర రాజుల వేసవి రాజధాని అయిన పెనుగొండ దీనావస్థను గాంచి 12 సంవత్సరాల చిరు ప్రాయంలోనే 'పెనుగొండ లక్ష్మి' అనే పద్య కావ్యం వ్రాశారన్నారు.స్వామి శివానంద సరస్వతి వీరికి 'సరస్వతీ పుత్ర' అని బిరుదునిచ్చి సత్కరించారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పద్మశ్రీ బిరుదును 1972లో పొందారని జిల్లా కలెక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులను కీర్తించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు , సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జలవనరుల శాఖ ఎస్ ఈ తదితరులు పాల్గొన్నారు..



## ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారణమైన వారిని శిక్షించి చర్యలు తీసుకోవాలి.

### డిప్యుటీ తహాశిల్దార్ కు వినతిపత్రం అందజేత.

బేతంచెర్ల మార్చి 28( పల్లె వెలుగు ). దైవ సేవకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలి. ఏసుక్రీస్తు దైవ సేవకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పాలక ప్రభుత్వం ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపి సత్వరం న్యాయం చేయాలని బేతంచెర్ల మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బ్రదర్ దాసన్న, బ్రదర్ డివిఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట బేతంచెర్ల మండలం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా పాస్టర్స్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైస్తవులపై దాడులు, చర్చిలపై దాడులు అధికమయ్యాయని ఈ విషయంపై పాలక ప్రభుత్వం బాధ్యత వహించి దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారి కోరారు. క్రైస్తవ్యం అంటే మతం కాదని మార్గమని, ప్రజలకు సువార్తలు అందిస్తు, ఎంతోమంది నిరుపేదలకు ఆదర్శంగా ఉంటూ సేవ చేస్తున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల ను రాజమండ్రి దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి దాదాపు 12 నుండి ఒంటిగంట ప్రాంతంలో దాడి చేసి హత్య చేయడం అత్యంత దారుణమైన సంఘటనాని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు ప్రజలు చెడు మార్గంలో నుండి మంచి మార్గంలోకి నడవాలని అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబాలను పోషించుకోవాలని దేవుడి సువార్తలో అందిస్తున్న దైవ సేవకులపై దాడి చేయడం ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని వారు అన్నారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి కారణమైన వారిని ప్రభుత్వం ఉన్నత అధికారులతో విచారణ చేసి దోశలను శిక్షించి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, అలాగే క్రైస్తవులపై , చర్చిలపై దాడులు చేస్తున్న వారిని ప్రభుత్వమే చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని క్రైస్తవులకు రక్షణ కల్పించాలని వారి కోరారు. అనంతరం రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యెరూషలేము ప్రార్థన మందిరం బేతంచెర్ల పాస్టర్ కే కుమార్, కొలుములపల్లి పాస్టర్ ఆనంద్, బెతస్తా మందిరం మల్లేష్, జి వేణుగోపాల్, దేవరాజు, సురేష్, సుధీర్, శాలెం యు భాస్కర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థుల బియ్యంను బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్న లక్ష్మీదేవి, హరికృష్ణ ,సుభాష్ వార్డన్ లను వెంటనే సస్పెండ్ చేయాలి

### అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ డిమాండ్

బద్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 28 బద్వేల్ పట్టణంలోని ఎస్సీ వన్ ఎస్సీ టు బాలికల వసతిగృహం వార్డన్ లైన లక్ష్మీదేవి ,హరికృష? ,సుభాష్ అనే వార్డెన్లను హాస్టల్ విద్యార్థుల బియ్యాన్ని అక్రమార్గంలో తరలిస్తు అమ్మిన వీరిని వెంటనే సస్పెండ్ చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ సూపర్డెంట్ వెంకటరత్నం మేడం గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్లు విద్యార్థులను బలవంతంగా ఇంటికి పంపిస్తూ బియ్యాన్ని మిగిల్చుకొని రోజు మెనూలో ఎన్ని గ్రాములు ఆహారాన్ని ఉండాలో అన్ని గ్రాములు కంటే తక్కువ ఉండి బియ్యం ను మిగిలించుకొని అడ్డదారిలో 60 బస్తాలు బియ్యాన్ని అమ్ముకున్న వీరిపై చర్యలు తీసుకోవాలి విరు హాస్టల్ విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం వలన విద్యార్థులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు హాస్టల్ వార్డెన్లు విధులకు సక్రమంగా హాజరు కాకుండా వారు వ్యక్తిగత పనుల కోసం నిరంతరం పనిచేసుకుంటూ ఉన్నారు విద్యార్థి యొక్క సమస్యలు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు అంతేకాకుండా వీరు ఏ ఎస్ డబ్ల్యూ రామయ్య గారికి నెల నెల మామూలు ఇవ్వడం వలన ఆయన హాస్టల్లో విజిట్ కూడా వెళ్లకుండా తన విధులకు సక్రమంగా హాజరు కాకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉండడం వల్ల హాస్టల్ బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలిస్తూ వెళ్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న కూడా చర్యలు తీసుకోవాలి హాస్టల్ను పర్యవేక్షించవలసిన హరికృష?, సుభాష్ ,లక్ష్మీదేవి వార్డెన్లు విద్యార్థులకు వండాల్సిన బియ్యాన్ని ఆటోలో తరలిస్తూ అడ్డంగా దొరికిపోయారు. బద్వేల్ లోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఈ ఘటన చోటు చేసుకుంది. హాస్టల్లో బియ్యం బస్తాలు బయటకు తెచ్చి ఆటోలో తరలిస్తు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు గతంలోనూ వీరిపై ఇటువంటి ఆరోపణలు ఉన్నాయి. అధికారులు పట్టించుకోక పోవడంతో తన అక్రమాల్ని అలాగే కొనసాగిస్తున్నాడు. వీరు మార్కెట్ కు తరలిస్తున్న హాస్టల్ బియ్యం సంబంధించి ఆధారాలతో సహా పై అధికారులకు సమర్పించడం జరుగుతుంది వీరిపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గారు జిల్లా కలెక్టర్ గారు ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అందరికీ ఈ విషయం తీసుకెళ్లి ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు సందరరేగా తెలియజేశారు



## వల్లభనేని వంశీకి ఈరోజు వరుసగా రెండో షాక్

వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఈరోజు వరుసగా రెండో షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు కొట్టివేసింది. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ కు కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందరరేగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని కోర్టు వ్యాఖ్యానించింది.

# ప్రజాసేవకు అంకితమైన గుంటు పల్లి కుటుంభం.

**టీడీపీ ఆవిరావం నుంచి టీడీపీ విజయానికి కృషి చేస్తున్న కుటుంబం.**
**తండ్రి కోరిక నెరవేర్చిన హరిబాబు.**
**టీడీపీలో కష్టానికి ప్రతిఫలం లభిస్తుంది.**
**ఎం. ఎం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.**
**సేవకు ప్రతిఫలం ...నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా" గుంటుపల్లి హరిబాబు"**
**మంత్రి నారాలోకేశ్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు.**

నంద్యాల ప్రతినిధి. మార్చి 28 . పల్లె వెలుగు ): తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే పదవులు వస్తాయి అనేందుకు ఉదాహరణ గుంటుపల్లి కుటుంబం.ఆ కుటుంబం లోని అందరూ ప్రజాసేవకు అంకితం అయ్యారు.తెలుగుదేశం పార్టీ ఆవిరేయం నుంచి ఆ కుటుంబం టీడీపీ విజయానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.వివాదాలకు దూరంగా ఉంటూ,అందరితో కలుపుగోలు తనంతో ఉంటూ ప్రజలకు,రైతులకు,కార్యకర్తలకు తోచిన సహాయం చేస్తూ అందరితో సెహబాష్ అనిపించుకున్నారు.తెలుగుదేశం పార్టీలో 40 ఏళ్లుగా ఉంటూ ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా ఆదరక,బెదరక పార్టీని నమ్ముకున్నారు.ఒకరు కాదు ముగ్గురు ఆ ఇంత పేరిణి నమ్ముకోవడంతో పదవులు దరిచేరాయి.పదవులు వచ్చినా రాకపోయినా పార్టీ విజయానికి కృషిచేస్తూ,ప్రజా సేవకు అంకితం కావడం,అంకిత భావాన్ని దృష్టిలో పెట్టుకొని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి నీ గుంటుపల్లి హరిబాబు కు వరించింది.2024 ఎన్నికల్లో ఎం.ఏం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.తండ్రి వెంకటేశ్వర్లు కోరికను హరి బాబు తీర్చారు.వివరాల్లోకి వెళితే సినీనటుడు నందమూరి తారక రామారావు పేద ప్రజల సమస్యలు చూసి చలించి తెలుగుదేశం పార్టీని స్థాపించారు.ఎన్నికల్లో భారీ విజయం సాధించారు.ఎన్టీఆర్ పాలనలో ప్రజలకోసం పాటు పడడంతో ఎందరో వివిధ పార్టీలకు చెందిన వీరాభిమానులు టీడీపీ లో చేరారు.చిన్న తనం నుంచి ప్రజా సేవ చేస్తున్న గుంటుపల్లి వెంకటేశ్వర్లు టీడీపీ లో చేరారు.నాటి నుంచి పార్టీ విజయానికి తన వంతు సహకారం అందించారు.గతంలో కర్నూల్ జిల్లాలో చురుకుగా పనిచేయడంతో జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.పార్టీ కోసం కష్టపడడంతో నంద్యాల మండలం చాబోలు సహకార సంఘం ఉపా దక్ష్యులుగా 1994 లో పనిచేశారు.అక్కడినుంచి 1995 లో రైతు నగర్ ఎంపీటీసీ మెంబర్ గా,మండల విప్,కర్నూల్ జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులుగా మంచి గుర్తింపు తెచ్చుకొని ప్రజా సమస్యలను పరిస్కరించడంతో అందరి దృష్టిలో పడ్డారు.2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆయనను కాంగ్రెస్ పార్టీలో చేరాలని సాదరంగా ఆహ్వానించినా టీడీపీ తప్ప ఏ పార్టీలో చేరను అని ఖరా ఖండిగా చెప్పారు.2006 లో రైతునగర్ గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు.అనంతరం నంద్యాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా,కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాదక్ష్యులుగా పనిచేశారు.గుంటుపల్లి వెంకటేశ్వర్లు సతీమణి కోటేశ్వరమ్మ 1980 నుంచి 1987 వరకు నంద్యాల మండల సమితి కో అప్షన్ మెంబర్ గా పని చేశారు.హరిబాబు ఊహ తెలిసినప్పటి నుంచి తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ,పార్టీకి ,ప్రజలకు సేవలు చేయడం ఆయన మనసులో అప్పటినుంచి టీడీపీ వీరాభిమాని అయ్యారు. తల్లిదండ్రులకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ అందరితో కలుపుకొని పోయి వివాదాలకు దూరంగా ఉండేవారు.పదవులు వచ్చినా రాకపోయినా టీడీపీ నాయకుల విజయానికి కృషి చేసేవారు.గుంటుపల్లి హరిబాబు కు 2020 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పదవి లభించింది.రైతు కుటుంబంలో పుట్టడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలు వివరించారు.రైతుసమస్యలపై అవగాహన ఉండటాన్ని పార్టీ మరో సారి గుర్తించి 2023 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ఉపాదక్ష పదవి ఇచ్చారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు 2023-2024 సంవత్సరం ఎన్నికల్లో భాగంగా పలు నియోజకవర్గాల్లో పరిశీలకులుగా నియమించారు. పార్టీ అధ్యక్షుడు నిర?యం మేరకు కొత్త ప్రదేశాలు అయినప్పటికీ గ్రౌండ్ లెవల్లో రిపోర్ట్ ను అధిష్టానంకు పంపించడం శాయశక్తులా సఫలీకృతులు అయ్యారు.టీడీపీ శ్రేణులు పడిన కష్టానికి కూటమి ప్రభుత్వం విజయం సాధించింది.పార్టీకి కృషి చేసిన వారికి సముచిత స్థానాలు కల్పించడంలో కొంత జాప్యం జరిగినా టీడీపీ నీ నమ్ముకున్న గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా అధిష్టానం ప్రకటించింది.గత ఎన్నికల్లో నంద్యాల టీడీపీ అభ్యర్థిగా పోటీ



చేసిన ఎం.ఎం.డి.ఫరూక్ విజయంలో హరిబాబు ఒకరు.ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గం పరిశీలకుడిగా ఉన్నారు.నంద్యాల జిల్లాల్లో ఇతర పార్టీల్లో చేరకుండా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పదవులు పొందిన వారిలో ప్రథమ స్థానంలో ఎం.ఎం.డి.ఫరూక్ కుటుంభం తర్వాత గుంటుపల్లి కుటుంబం రెండవస్థానంలో ఉండటం విశేషం. ఎన్నికల ముందు నాలుగు నెలలు పార్టీ ఆదేశాల మేరకు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఎండను లెక్కచేయకుండా ఉదయం నుంచి రాత్రి వరకు పలువురిని కలుస్తూ ఖర్చుకు వెనకాడకుండా ఫరూక్ విజయానికి కృషిచేశారు.వివాదాలకు దూరంగా ఉండడం అందరి నీ కలుపుకుంటూ చేదోడు, వాదోడుగా ఉండేవారు.నిరంతరం పార్టీకోసం సేవలందించిన గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి లభించింది.ఈ సందరరేగా కె.ఎస్.కె.న్యూస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకున్న వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూక్,నారా లోకేష్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ప్రజలకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.రైతునగర్ లో సంబరాలు మొదలయ్యాయి.కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో బాధ పడుతున్న విద్యార్థి కి ఆర్థిక సహాయం



నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు ):పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామానికి చెందిన జీవీ నాగయ్య కుమారుడు రిషికేష్ కర్నూలులోని ప్రైవేటు పాఠశాలలో చదువుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. ఈ సమయంలో రిషికేశ్ బ్రెయిన్ స్ట్రోక్ కు గురై బాధపడుతున్నాడని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం విషు?వర్ధన్ రెడ్డి వారి కుటుంబానికి చేయూతనిస్తూ ఆపరేషన్ కొరకు 25వేల రూపాయలు వారి అకౌంట్ కు పంపడం జరిగింది.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కేవలం సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకొని మాత్రమే ఈ సహాయం చేయడం జరిగిందని , వీలైన వారందరూ ఇలాంటి వారికి సహాయం చేయాలని అభ్యర్థించారు.

## బుగ్గమల్లేశ్వర స్వామీ దేవస్థానంలో మాస శివరాత్రి పూజలు




పల్లె వెలుగు చాగలమర్రి న్యూస్ మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో స్థానిక శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామీ దేవస్థానంలో ప్రతి నెల మాస శివరాత్రి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు.అదే విధంగా శుక్రవారం శివునికి అభిషేకం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు , అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కృష?ం శివ ప్రసాద్ ,ఉపాధ్యక్షుడు జ్వాల నరసింహయ్య, కోశాధికారి కూరపాటి వర ప్రసాద్ , కార్యదర్శి కామిశెట్టి మధుసూధన్ రావు , ఉప కార్యదర్శి తొమ్మంద్రు వినోద్ కుమార్ , కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్లపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకధర లక్ష్మణ బాబు , కమిటీ సభ్యులు , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

### -ముద్దాయి వద్ద నుండి సెల్ ఫోన్, కడియం ,బైక్ స్వాదినం

### -ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము



ఆత్మకూరు. మార్చి 28 .పల్లె వెలుగు ): ఆత్మకూరు పట్టణం నందు మార్కెట్ యార్డ్ దగ్గర గాయుబ్ అను వ్యక్తి 25.03.2025 రాత్రి పడుకుని ఉంటే బీరువా షాపులో బయట నిద్రిస్తుండగా ముర్తుజావలి మరియు రమణ అనువారు మోటార్ బైక్ పై వెళ్లి అతని నిద్ర లేపి డబ్బులు ఇవ్వమని బెదిరించి మూర్తి జావలి తన చేతికున్న కడియంతో కొట్టి గాయపరిచి అతని వద్ద నుంచి వెయ్యి రూపాయలు విలువ చేసే ఒక సెల్ ఫోను మరియు 50 రూపాయలు తీసుకున్న గా అతను కేకలు వేయడంతో మోటర్ బైక్ పై పారిపోవడం జరిగింది, అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు బందిపోటు దొంగతనముగా కేసు నమోదు చేయడం జరిగింది.నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మరియు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనతో ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.రాబడిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ఉర్దూ స్కూలు వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి మోటార్ బైక్ ను మరియు కడియం ను తీసుకొని అరెస్టు చేసి కోర్టు కు పంపడమైనది. ఈ కేసు నందు నారాయణరెడ్డి సిబ్బంది రవి మదర్ శివరాం లక్ష్మణ్ వెంకటస్వామి రంగస్వామి అమీర్ ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరచడం జరిగింది.

## కన్నడ భక్తుల కోసం ప్రత్యేక రైలు

### - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు ):ఉగాది పండుగను పురస్కరించుకొని కరా?టక, మహారాష్ట్రల నుంచి వందల కిలోమీటర్ల దూరం కాలినడకన కన్నడ, మరాఠీ భక్తులు నంద్యాల జిల్లా శ్రీశైల పుణ్య క్షేత్రం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకొని తిరుగు ప్రయాణ సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు రైలు సౌకర్యం కల్పించినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలుపుతూ నంద్యాల, మార్కాపూర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా 31-మార్చి-2025 (సోమవారం) నాడు నడవనున్న, గుంటూరు-హుబ్లి-గుంటూరు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలును కరా?టక, మహారాష్ట్ర వాసులు సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల మీదుగా శ్రీశైలానికి వెళ్లే భక్తులు, తిరుగు ప్రయాణంలో కూడా ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా భాస్కర్ నాయుడు

.పల్లె వెలుగు మార్చి 28 డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులు శీలం భాస్కర్ నాయుడు, కార్యదర్శి ఎన్. మద్దయ్య యాదవ్ లు గెలుపొందారు. అనంతరం వారు మాట్లాడుతూ శుక్రవారం ముగ్గురు లాయర్లు డోన్ బార్ అసోసియేషన్ లో పోటీపడ్డారు మొత్తం 219 ఓట్లు ఉంటే, 208 ఓట్లు పోల్ అయినాయి, అందులో భాస్కర్ నాయుడుకు మాత్రమే 151 ఓట్లు వేసి గెలిపించిన లాయర్ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు, అంతేకాకుండా బార్ అసోసియేషన్ కి ఏదైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళతానని హామి ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా శీలం భాస్కర్ నాయుడు ఎన్నిక కావడం పట్ల లాయర్లందరూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి, పూల దండ వేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డోన్ బార్ అసోసియేషన్ లాయర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేకి ఒప్పందలను పూర్తిగా రద్దు చేసి, ప్రజలపై పెరిగిన విద్యుత్ బారాలను రద్దు చేయాలి






### -సిపిఎం డిమాండ్

నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు ):వైసిపి ప్రభుత్వం హయంలో ఆదాని సంస్థ అయిన శక్తితో చేసుకున్న ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ ఇ కార్యాలయ అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు రామచంద్రుడు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ,కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సీనియర్ నాయకులు తోటమద్దులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు 60 మందికి పైగా పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయంలో అదాని సంస్థ అయిన సేకి తో విద్యుత్ ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలి. ఆ ఒప్పందాలు చేసుకునేందుకు ఆదాని రాష్ట్ర ప్రభుత్వంలోని కొంతమందికి 1750 కోట్లు చెల్లించామని అమెరికాలో కోర్టులో బయటపడిన విషయం అందరికీ తెలిసినదే. ఆ అవినీతి స్కామ్ లో ఉన్న ప్రతి ఒక్కరిని తక్షణమే అరెస్టు చేసి, ఇప్పటికే ప్రజల పైన వేసిన దాదాపు 15 వేల కోట్ల విద్యుత్ భారాలను పూర్తిగా ఉపసంహరించుకోవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు స్మార్ట్ మీటర్లను పెడితే పగలగొట్టండి అని చెప్పి ఈరోజు స్మార్ట్ మీటర్లను బిగించండి అంటూ హుకుం జారీ చేయడం జరుగుతుంది. రైతుల మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని పూర్తిగా ఎత్తివేయాలి రైతులకు ఇచ్చిన ఉచిత కరెంటు హామీని నెరవేర్చాలని,స్మార్ట్ మీటర్లను పూర్తిగా నిషేధించి ప్రజల పైన ఎలాంటి భారాలు లేకుండా చూడాలని అన్నారు.అదేవిదంగా పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమలకు, చిన్నచిన్న వ్యాపార దుకాణ సముదాయాలకు స్మార్ట్ మీటర్లను బిగించడం ద్వారా ఐదు వేలు వచ్చే కరెంటు బిల్లు, సర్ చార్జీ ట్రూ అప్ చార్జిలంటూ అదనపు చార్జీలతో కలుపుకుని 20 వేలకు పైగా వస్తుందని, ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు విన్నవించుకున్నారని, రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల ను ఇంటింటికి బిగించే ప్రయత్నం చేయబోతున్నారని, ప్రజలంతా స్మార్ట్ మీటర్లను మా ఇంటికి బిగించవద్దని తిరగబడాలని లేకుంటే విద్యుత్ బారాలు ఎక్కువ అవుతాయని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వినియోగం సాధారణ ప్రజలకి ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియదని, ఎప్పుడు కట్ అవుతే అప్పుడు రీఛార్జ్ చేసుకునే పద్ధతి తెలియదని, కావున ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని వెంటనే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి మేము వస్తే పూర్తిగా రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా కోర్టులో స్మార్ట్ మీటర్ల ను పూర్తిగా రద్దు చేయాలని కేసు దాఖలు చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇప్పుడు ఇప్పుడు ఏ విధంగా స్మార్ట్ మీటర్లను పెట్టమని చెప్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎన్నికల ముందు ఇచ్చిన మాట్లాడిన మాటలు ఏమయ్యాయని అన్నారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి కరెంటు షాక్ తప్పదని హెచ్చరించారు.


## ఆరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం..

### దాత పఠాన్ గౌస్ బాషాకు అభినందనలు వెల్లువ..



మర్రిపాడు మార్చి 28 పల్లె వెలుగు అల్లంపాడు గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి కొంతకాలంగా లివర్ సంబందించిన వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారికి తనవంతు సహాయంగా పల్లవోలు గ్రామానికి చెందిన పఠాన్ గౌస్ బాషా 13000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఎవరికి వారే యమునా తీరు అన్న రీతిలో ఉన్న నేటి సమాజంలో తనలోని మానవత్వాన్ని పరమలింప చేసే విధంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందించి తనలోని మానవత్వాన్ని పఠాన్ గౌస్ బాషా చాటి చూపాడని పలువురు ఆయనను సోషల్ మీడియా వేదికగా అభినందించారు.

## శాంతిరాం ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం




నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు ):శాంతిరాం ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో శాంతిరాం ఫార్మసీ, శాంతిరాం మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించారు.శిబిరాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ డివి అశోక్ కుమార్ ప్రారంభించారు. శిబిరంలో 28 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ. మధుసూదన చెట్టి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్లాసుబ్బయ్య , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.రక్తదానం వల్ల ప్రాణాలను రక్షించడమే కాకుండా ఆరోగ్య పరంగా కూడా ప్రయోజనాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను, సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు.




## భగవన్నామస్మరణ ముక్తికి సోపానం

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు ):భగవన్నామ స్మరణ ముక్తికి సోపానమని, సకల కలుషితాలనుండి దూరం చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు గత రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందరరేగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన మరియు హోమము నిర్వహించారు. గత మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజనలు, గీతాప్రచారకులు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి. రఘురామయ్య, బి. దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ. భాస్కర్ రెడ్డి, ఎ. బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, యం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్థన్ రెడ్డి, ఒ వెంకట ప్రసాద్, ఒ.రమేష్, అంబటి రమాదేవి, వెంకటనారాయణమ్మ, ఎ.భారతి, జె.జయమ్మ,ఎ. పద్మ లక్ష్మి , పి.లక్ష్మీ, ఎస్.సావిత్రమ్మ, యం.రామలక్ష్మమ్మ, ఎ. సరోజ, బి. రాజేష్, ధర్మప్రచారకులు అంబటి చంద్రశేఖర్ రెడ్డి, రాముడు నాయక్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ధ్యేయం.






**మీ సమస్య - మా పరిష్కారం" కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రజల వినతులను పరిష్కరిస్తాం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

కర్నూలు పల్లె వెలుగు .....మీ సమస్య - మా పరిష్కారం' కార్యక్రమం ద్వారా కర్నూలు నియోజకవర్గంలోని ప్రజల వినతులను పరిష్కరిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మౌర్య హెూటల్ లోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్ లో కర్నూలు నియోజకవర్గం లో ని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు "మీ సమస్య - మా పరిష్కారం"అనే కార్యక్రమం ను ప్రారంభించి అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా స్వీకరించారు. మంత్రి మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గం లోని ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలలు దాటిందని, కర్నూలులో ఉండే సమయంలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నియోజకవర్గంలోని ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి పరిష్కరిస్తున్నామని అయితే గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ఈరోజు నూతనంగా "మీ సమస్య - మా పరిష్కారం" అనే కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించి అధికారుల సమక్షంలోనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. ఈరోజు కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి, మున్సిపల్ శాఖ కు సంబంధించినవి, పింఛన్లకు సంబంధించిన విన్నతులు వచ్చాయని తక్షణమే పరిష్కరించాలని ఇప్పుడు వచ్చిన వినతులు మరల పునరావ ృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు కూడా వినతులను క్షుణ?ంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మంత్రి అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎందుకీ మానవ జన్మ? ఎప్పుడు దీనికి విముక్తి?




జీవితం మీద మనకు విసుగు పుట్టినప్పుడు "ఛీ మనిషిగా ఎందుకు పుట్టాను రా బాబూ" అని మనం అనుకుంటూ ఉంటాం. అసలు మనిషి జన్మ ఏమిటి? దీనికి విముక్తి ఎప్పుడు అనే విషయాలను తెలుసుకుందాం. నిజంగా మానవ జన్మ అంత నీచనిక ృష్టమైనదా? అసలు మనం ఈ భూమ్మీద ఎందుకు పుట్టాం%ొా% ఎందుకు చనిపోతున్నాం? చనిపోయాక ఎక్కడికి పోతాం? ఇలాంటి ప్రశ్నలన్నీ మనిషికి సర్వసాధారణంగా వస్తుంటాయి.

**మనం అనుకున్నట్లుగా మనిషి జన్మ నీచమైనది కాదు ఉత్తమోత్తమమైనది.** పునరపి జననం, పునరపి మరణం అంటారు. జన్మ అంటే మళ్లీ పుట్టడం అంటే చనిపోయిన వాళ్ళు మళ్ళీ పుట్టడమే జన్మ. కానీ తిరిగి మానవ జన్మే వస్తుంది అని మాత్రం చెప్పలేం. ఎందుకంటే మనం ఎలాంటి జన్మ ఎత్తాలో మనం సంపాదించుకున్న జ్ఞానం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. కర్మ ఫలాలను బట్టే మనిషి జన్మ ఉంటుంది. మనిషి జన్మ అనేది దేవుడికి మనిషి చేరువ కావడానికి దొరికిన ఓ అపూర్వమైన అవకాశం. భక్తి మార్గంలో ఉండి వైరాగ్యం చెంది భగవంతుడిని చేరుకోవడానికి మనిషి జన్మ తప్పితే మరో జన్మలో ఆ అవకాశం లేదు. అయినా పూర్వ జన్మ పుణ్య ఫలంతో సాలీడు, ఏనుగు, పాము, నెమలి వంటివి దేవుడిని పూజించి ముక్తి పొందినట్టు మన పురాణ గ్రంథాలు తిరగేస్తే తెలుస్తుంది. కానీ మనిషిగా పుట్టిన వారంతా భగవంతుడికి దగ్గరయ్యే మార్గాన్ని నిజంగా ఉపయోగించుకుంటున్నారా లేదా అనేది మనకు మనం ఆలోచించుకోవాలి. మనిషి పుట్టినప్పటి నుంచి తాను చెయ్యాల్సిన మంచి పనులు చేయక తప్పదు. సంసార సాగరంలో ఈదుకుంటూ పోవడం తప్ప మనకు మరో దారి లేదు. ఇందులో మరో దారి లేదు.లి

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# రాయలసీమ యూనివర్సిటీని ప్రక్షాళన చేయండి.

**అన్యాక్రాంతమైన యూనివర్సిటీ భూములను కాపాడండి. రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించండి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తి కి వినతి పత్రం అందజేత.**




కర్నూలు పల్లె వెలుగు ...రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని తక్షణమే ప్రక్షాళన చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.మధుమూర్తి గారిని విజయవాడలోని ఆయన కార్యాలయంలో వారు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ ఏర్పడి దాదాపు 16 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని అన్నారు. యూనివర్సిటీలో విద్యార్థులకు యూనివర్సిటీలోనే రీసెర్చ్ లు జరగకపోవడంతో యూనివర్సిటీ స్థాయి తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్సిటీ ఎకరాలల్లో భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని కాపాడాలని గతంలో పలుమార్లు విన్నపించినప్పటి కూడా, జిల్లా ఉన్నతాధికారులు,వర్సిటీ అధికారులు ఏమాత్రం కూడా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమ విశ్వవిద్యాలయంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, వాటిపైన నేటికీ సమగ్ర విచారణ జరిపించలేదని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని పలుమార్లు విన్నపించినప్పటికీ కూడా కమిటీల పేరు చెప్పి కాలం వెళ్ళదీస్తూ, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీలో బోధన మరియు బోధ నేతర సిబ్బంది లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. కోర్టు పరిధిలో కేసులో ఉన్న ముగ్గురు ప్రొఫెసర్లకు యూనివర్సిటీ అధికారులు ఇంక్రిమెంట్ ఇవ్వడం సమంజసం కాదని, వారిని ఉన్నతమైన బాధ్యతల్లో వర్సిటీ అధికారులు నియమించి పరిపాలన సాగిస్తుండడం సరైనది కాదన్నారు. అదేవిధంగా వర్సిటీలో ఉన్న డిపార్ట్మెంట్లకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించ లేకపోవడంతో, సిబ్బంది తమ సొంత నిధులను ఖర్చు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు నిధులు లేకపోవడంతో, మౌళిక సదుపాయాల మరమ్మత్తులు చేయకపోగా, టాయిలెట్స్ లకు నీళ్ల సరఫరా లేకపోవడంతో భవనంలో, అంతస్తుల లో ఉన్న టాయిలెట్స్ నుంచి దుర్వాసన బయటికి వెదజల్లుతోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున తక్షణమే రాయలసీమ యూనివర్సిటీ ని ప్రక్షాళన దిశగా తీసుకెళ్లాలని, యూనివర్సిటీ అభివ ృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలో పరిశోధనలు పెంచేందుకు అవసరమైన వసతులను కల్పించి, వర్సిటీని పరిశోధక కేంద్రంగా మార్చాలని, అన్యాక్రాంతమైన యూనివర్సిటీ భూములను కాపాడాలని, పరిస్థితిలో ఖాళీగా ఉన్న బోధన మరియు బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, కోర్టు పరిధిలో కేసులో ఉన్న ముగ్గురు ప్రొఫెసర్లకు ఇంక్రిమెంట్లు నిలిపివేసి, ఉన్నతమైన బాధ్యతల నుండి తప్పించాలని చైర్మన్ ని కోరడం జరిగిందని వారు తెలిపారు. చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ఏఐఎస్ఎఫ్ పేర్కొన్న అంశాలపై సమగ్రంగా విచారణలు జరిపించి, శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. చర్యలు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు.ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకురాలు షణ్ముఖ ప్రియ తదితరులు ఉన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

### టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు.



మద్రిపాడు మార్చి 28 పల్లె వెలుగు : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ సందర్భంగా నేడు ఉదయం 9 గంటలకు మద్రిపాడు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో మేరకు ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగురని అదేవిదంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కూడా నిర్వహించబడునని .. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మద్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి. డివైఎఫ్ఐ




కడప పల్లె వెలుగు .ప్రతినిధి మార్చి 28 రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ప్రభుత్వం వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కడపలో కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2022 నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని, రెండేళ్లు సుదీర్ఘ పోరాటం తర్వాత ఫీజికల్ ఈవేంట్స్ నిర్వహించారు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఒరిగింది ఎమి లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 20వేలు దాక పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరి వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూం అద్దెలు కట్టలేక, పుస్తకాలు కోనలేక ఇంటిని కుటుంబాన్ని వదిలేసి చదువుకుంటుటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.



ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాగానే గోంతు ముగబోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు. కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ సభ్యులు వంశీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## నూతన గౌరవాధ్యక్షులుగా ఖాజా పీర్

ప్యాపిలి,మార్చి 28.( పల్లె వెలుగు ): పట్టణంలోని జామియా మసీద్ నూతన కమిటీని శుక్రవారం ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గౌరవ అధ్యక్షులుగా మైనార్టీ నాయకులు ఖాజా పీర్, అధ్యక్షులుగా మహబూబ్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా జహంగీర్ సాహెబ్, సెక్రటరీగా కాలే మహబూబ్ సాహెబ్, ట్రెజరర్ గా మిర్చి ఖాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జామియా మసీదు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గౌరవాధ్యక్షులు ఖాజా పీరు మాట్లాడుతూ జామియా మసీదు, మైనారిటీల అభివ ృద్ధి కోసం శక్తి వంచన లేకుండా తమ నూతన కమిటీ క ృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన కమిటీకి పట్టణ ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మవారి శాలలో ఆర్య వైష్యుల సమావేశం.



బేతంచెర్లమార్చి 28( పల్లె వెలుగు ). స్థానిక అమ్మవారి శాలలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్రధమ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ ఆర్థిక సహకారంతో బేతంచెర్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్ చేతులమీదుగా ఉగాది పండుగ పురస్కరించుకొని,పేద ఆర్యవైశ్యులకు ఉగాది కానుకను పంచారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందగడ్డల జనార్ధన్ ,కార్యదర్శి మారం విష?మోహన్, కోశాధికారి అనుముల సుధీర్ కుమార్ మరియు ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్,కలికి సతీష్ కుమార్, ఇటిక్యాల మధు సురేంద్ర, అనుముల కిషోర్, ఓబుగారి గణేష్, బచ్చు లక్ష్మీనారాయణ, ఎల్ఐసి సురేష్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పాములపాడు మార్చి 28పల్లె వెలుగు ):-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంకు చెందిన ముక్కల సుచిత్ర కి 40,000/-రూపాయల, మరియు మద్దూరు గ్రామంకు చెందిన జడల్ నాయక్ కి 20,524/-రూపాయల, లింగాల, పాములపాడు, రుద్రవరం, తదితర గ్రామాల బాధితులకు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య సిఫార్సుతో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతి అని, పేదలకు ఆపన్న హస్తం అందించటంలో ఎప్పుడు ముందుంటారని, పేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది రూపాయలను అందించి ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కొనియాడారు. అడిగిన వెంటనే అతితక్కువ సమయంలో తమను పెద్ద మనస్సుతో ఆదుకున్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి లబ్దిదారులకు క ృత్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కడియం.వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జ్ బండ్లమురి.చంద్రశేఖర్, లక్ష్మీకాంత రెడ్డి, ఆదిరెడ్డి, కంభం.మోహన్ గౌడ్, వై. దానమయ్య, గంట. రమేష్, గంట మధు సుధాకర్, నాగేశ్వరావు, లింగేష్ గౌడ్, వినయ్, రాజేష్, లెనిన్ బాబు, రామక ృష?, తోట నారాయణ, నరసింహుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆదివారం వాసాపురం దేవస్థానం నందు పంచాంగ శ్రవణం



రుద్రవరం ప్రతినిధి మార్చి 28( పల్లె వెలుగు : రుద్రవరం లో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 30 వ తేదీ అనగా ఆదివారం విశ్వాస నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. ఉగాది రోజు ఉదయం 11 గంటల నుండి ఆలయ ప్రధాన అర్చకులు వారణాశి గోపీ శర్మ పంచాంగ శ్రవణం చేస్తారని, కావున ఈ కార్యక్రమంలో వాసాపురం వెంకటేశ్వర స్వామి భక్తులు, రుద్రవరం గ్రామ మరియు మండల పరిసర ప్రాంత ప్రజలకు ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా అర్చకులు, దేవస్థానం కమిటీ తెలిపారు.

# కవి సమ్మేళనంలో ఎమ్మెల్యే సోమిరెడ్డిచే చిరుసన్మానం

## రచయిత (కవి)రామాయణం దుర్గాప్రసాద్ కి పలువురి అభినందనలు

నెల్లూరు మార్చి 28 పల్లె వెలుగు : ప్రాచీన తెలుగువిశిష్ట అధ్యనకేంద్రం వద్ద భారత ప్రభుత్వం వారు నిర్వహించిన తెలుగు సంవత్సరాది విశ్వావసు ఉగాది న నిర్వహించిన కవిసమ్మేళనంలో భాగంగా మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్పూర్ గ్రామ నివాసి రచయిత (కవి) రామాయణం దుర్గాప్రసాద్ పాల్గొని తాను స్వయంగా రచించిన కవిత్వాలతో అందరినీ మంత్ర ముగ్దులను చేసి తన అమూల్యమైన కంఠం తో కవితాగానం వినిపించడం జరిగింది. ఈ సందరరేగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చే చిరు సన్మానం అందుకోవడం జరిగింది. ఈ సందరరేగా రామాయణం దుర్గాప్రసాద్ తనలో దాగి ఉన్న రచనా కవిత్వాల ను ప్రదర్శించేందుకు చక్కటి అవకాశం కల్పించిన ప్రముఖులకు



రుణపడి ఉంటానని మీ అందరి సూర్తితోనే మున్ముందు మరెన్నో స్టేట్స్ పెరాఫార్మెన్స్ లతో ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు కొనసాగిస్తానని తెలిపారు. ఈ విధంగా రాష్ట్రంలో



నలుమూలల ఎక్కడ కవిత్వాల సమ్మేళనం నిర్వహించినా అందులో చురుగ్గా పాల్గొంటూ తనలోని విశిష్ట ప్రతిభతో ప్రేక్షకుల మన్ననలను,ప్రశంసలను పొందుతున్నారు.

# మాలలను అణచివేస్తే చూస్తూ ఊరుకోం....ఖబర్దార్ జగన్....



మాల మహానాడు. జాతీయ అధ్యక్షులు పిడతల వెంకటస్వామి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జేఏసీ పేరుతో మాలలను అణచివేయాలని ఊరుకోమని...ఖబర్దార్ జగన్ అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పిడతల వెంకటస్వామి మండిపడ్డారు.శుక్రవారం కర్నూల్ బిర్లా కాంపౌండ్ జగదీష్ మాల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ఓటమి తర్వాత మాలల జేఏసీ పేరుతో జగన్ పెయిడ్ ఆర్టిస్టులను తయారుచేసి రాష్ట్రంలో ర్యాలీలు సభలు పెడుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మాలలను దూరం చేయాలని చూస్తే సహించేదిలేదని హెచ్చరించారు. జగన్ మీ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రంలో మాలల జేఏసీ పేరుతో ఎన్ని కుట్రలు కుతంత్రాలు కుయుక్తులు చేసిన వైసిపి పార్టీని వైఎస్ జగన్ ను రాష్ట్రంలో మాలలు నమ్మే పరిస్థితి లేదన్నారు వికలాంగులు వృద్ధులు వితంతువులు శ్రమజీవులు కార్మికులు విద్యార్థులు ఉద్యోగుల కు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో గత వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మళ్లీ జేఏసీ పేరుతో మాలలను అణిచివేయాలని చూస్తే ఖబర్దార్ జగన్ చూస్తూ ఊరుకోమని తగిన రీతిలో వైసిపి పార్టీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి అధినేత్రి దగ్గుపాటి పురందేశ్వరి ని కలిసి మాలలకు రావాల్సిన న్యాయబద్ధమైన రిజర్వేషన్ హక్కుల కోసం చర్చిస్తామన్నారు ఈ సమావేశంలో జ మల చిన్న సుంకన్న ,బంగి నాగన్న మహేష్ ,బరిగే ల నాగరాజు పేదలు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇశ్రాయేలు దాడిని కేంద్ర ప్రభుత్వం ఖండించాలి

### బనగానపల్లెలో ముస్లింల నిరసన ర్యాలీ



బనగానపల్లె మార్చి 28పల్లె వెలుగు పాలస్తీనా పై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడిని కేంద్ర ప్రభుత్వము ఖండించాలని శుక్రవారం బనగానపల్లె పట్టణంలో ముస్లింలు నిరసన ర్యాలీ చేపట్టారు ఈ నిరసన ర్యాలీ స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి మొదలై నవాబు సర్కిల్ వరకు కొనసాగింది.ఈ సందరరేగా ముస్లింల మత గురువు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఎటువంటి భేదాభిప్రాయం లేకుండా ముస్లింలపై ఇజ్రాయిల్ జరుగుతున్న హింసాత్మక దాడిని ఖండించాలని ఈ మేరకు అంతర్జాతీయ సమాఖ్యలో ఇజ్రాయిల్ దాడిని ప్రస్తావించాలని డిమాండ్ చేశారు

## భువనేశ్వరి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) మార్చి 28 : కుప్పం మండలంలోని జరుగు పంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మహిళలు తమ సమస్యలను తెలపగా నారా భువనేశ్వరి సానుకూలంగా స్పందించారు. భువనేశ్వరి మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడు తోడుగా టిడిపి ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాచురల్ సైన్స్ పరీక్షకు 13 మంది విద్యార్థులు గైహాజరు

కొత్తపల్లి- పల్లె వెలుగు పదవ తరగతి పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన న్యాచురల్ సైన్స్(ఎన్ఎస్) పరీక్షకు 13 మంది విద్యార్థులు గైహాజరు అయ్యారని పరీక్షల నిర్వహణాధికారులు తెలిపారు. కొత్తపల్లి సెంటర్ నందు 175 మందికి గాను 169 మంది విద్యార్థులు హాజరుకాగా 6 గురు విద్యార్థులు గైహాజరు అయ్యారని తెలిపారు. అదేవిధంగా గోకవరం సెంటర్ నందు 87 మందికి గాను 80 మంది విద్యార్థులు హాజరు కాగా 7గురు విద్యార్థులు గైహాజరు అయ్యారని వెల్లడించారు. మొత్తం 262 మంది విద్యార్థులకు గాను 249 మంది విద్యార్థులు హాజరు కాగా 13 మంది గై హాజరయ్యారని పేర్కొన్నారు.

## తానా మహాసభలకు ఆహ్వానం..

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి కు తానా మహాసభల ఆహ్వాన పత్రాన్నిఅందజేసిన తానా ప్రతినిధులు..



ఏలూరు/నూజివీడు చీఫ్ బ్యూరో ,మార్చి,28: పల్లె వెలుగు ఉత్తర అమెరికా తెలుగుసంఘం(తానా) మహా సభలకు రావాల్సిందిగా తానా ప్రతినిధులు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఆహ్వానించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధిని కలిసి ఈ ఏడాది జూలై 3 నుంచి 5 వరకు అమెరికాలోని డెట్రాయిట్ లో జరిగే తానా మహాసభల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తానా చైర్మన్ గంగాధర్ నాదేళ్ల, తానా కానారేన్స్ డైరెక్టర్ సునీల్, మాజీ అధ్యక్షుడు జయరాం కోమటి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు

# పీ 4 విధానం అమలు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు ....సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ 4 విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో పేదరిక నిర్మూలనకు %ూ%4 (ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం) విధానం పై స్టేక్ హోల్డర్లతో, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రముఖులు తదితరులతో చర్చించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వరా?ంధ్ర 2047 లో భాగంగా ముఖ్యమంత్రి పేదరికం లేని సమాజంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో పీ4 (పబ్లిక్-ప్రైవేటు-పీపుల్స్-పార్ట్నర్‌షిప్) కార్యక్రమాన్ని ఉగాది నాడు ప్రారంభించనున్నారని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అత్యంత పేదరికం లో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ఈ కార్యక్రమం లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు...వీరిని గుర్తించేందుకు గత నెల 25వ తేది నుండి మార్చి 25వ తేది వరకు సర్వే ను నిర్వహించడం జరిగిందన్నారు...ఈ సర్వేలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం మందిని గుర్తించడం జరిగిందన్నారు..పీ4 విధానంలో భాగంగా పేదరిక నిర్మూలనకు వీలుగా 10 సూత్రాలను అనుసరించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు..జీరో పావర్టీ, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం,ప్రతి కుటుంబానికి నీరు ఇవ్వడం, రైతు-వ్యవసాయ సాంకేతికత, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రాడక్ట్ పరొక్షన్, స్వఛ్ఛ ఆంధ్ర తదితర సూత్రాల అమలు ద్వారా పీ4 విధానం అమలు అవుతోందన్నారు.

పేదలకు అండగా నిలవాలనుకునే దాతలు, పారిశ్రామిక వేత్తలు, స్వఛ్ఛరేద సంస్థలు ఈ కార్యక్రమం లో భాగస్వాములు అయి, తగిన సహకారం అందచేయవచ్చని కలెక్టర్ తెలిపారు.. అండగా నిలబడే వారిని మార్గదర్శిగా పేర్కొంటూ, పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్గదర్శి తోడ్పడతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి క్యూ ఆర్ కోడ్ ఉందని, తద్వారా మీ అభిప్రాయాలు తెలియచేయవచ్చని కలెక్టర్ సూచించారు.. పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.. ప్రభుత్వము అధికారంలోకి వచ్చినప్పటి నుండి కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.. పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, దీపం పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.. మిగిలిన కార్యక్రమాలు అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలని, అట్టడుగున ఉన్న వారిని పైకి తీసుకొని రావాలన్న ఉద్దేశంతోనే %ూ% 4 కార్యక్రమాన్ని ఉగాది రోజున ప్రారంభించుకుంటున్నామన్నారు ... పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు మార్గదర్శకులుగా ముందుకు రావాలని, పి4 విధానంలో భాగస్వాములై సహాయ సహకారాలు అందజేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్-స్వరా?ంధ్ర 2047లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు..రాష్ట్రంలో స్థిరమైన అభివృద్ధి సాధించే దిశగా లక్ష్యాలను రూపొందించుకుని, ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తోందన్నారు.. జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందని, ఈ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కు అత్యున్నత వర్గాలు మార్గదర్శకులుగా ముందుకు వచ్చి తగిన సహకారం అందచేయాలని ఎమ్మెల్యే సూచించారు.. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పీ4 విధానం ముఖ్యమంత్రి కి ఇష్టమైన అంశమని తెలిపారు..జిల్లాలో పెన్షన్ పంపిణీ లో ముందు ఉన్నామని, అలాగే ఈ కార్యక్రమంలో కూడా ముందు ఉండి పేదరిక నిర్మూలనకు ముందుకు రావాలని, ఇందుకోసం తమ వంతు సహకారాన్ని కూడా అందచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు..సమావేశంలో పీ 4 విధానం అమలుకు సంబంధించి పలువురు పరిశ్రమల ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలియచేశారు..సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.




## కనీస మద్దతు ధరకై రైతులు పేర్లను నమోదు చేసుకోండి

### -ఏవో కే మహేష్

కొత్తపల్లి- పల్లె వెలుగు: మండలంలోని రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రభి పంట కాలంలో రైతులు పండించిన కందులు,మినుములు మరియు శనగలు కనీస మద్దతు ధరకై స్థానిక రైతు సేవ కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాధికారి కె మహేష్ తెలిపారు. ప్రభుత్వం నిర?యించిన కనీస మద్దతుధర కందులు 7550 /క్వింట, సెనగలు 5650/క్వింట,మినుములు 7400/క్వింట గా ఉన్నవి. రైతులు తీసుకుని రావలసినది ఆధార్ కార్డు, ఆధార్ కు లింక్ అయినా ఫోన్ నెంబర్ తో రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి నమోదు చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కాకినాడ జిల్లా రిజిస్ట్రార్

### రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి చిక్కిన జిల్లా రిజిస్ట్రార్



కాకినాడచీఫ్ బ్యూరో మార్చి 28 పల్లె వెలుగు రూ.లక్ష లంచం తీసుకుంటూ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్పష్టమైన సమాచారంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి.. నిందితులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

**ఏసీబీ డీఎస్పీ కిశోర్‌బాబు వెల్లడించిన వివరాల ప్రకారం..** తునికి చెందిన ఆర్. రమేశ్‌బాబు తన భార్య పేరిట ఉన్న సమత గ్యాస్ ఏజెన్సీని కొన్ని కారణాల వల్ల తన పేరు మీదకు మార్చాలని జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. అందుకు ఆయన రూ.లక్ష డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆనందరావు నుంచి రూ. లక్ష, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి నుంచి రూ.25వేలు, అనధికారికంగా ఉన్న మరో రూ.80వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ వెలుగుల జగదీశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## నిరాధారమైన వ్యక్తి కి ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆదరణ



బనగానపల్లె మార్చి 28 పల్లె వెలుగు బనగానపల్లె పట్టణంలోని కాసాే పాఠశాల సమీపంలో షుగర్ వ్యాధి అధికమై ఖాసిం అనే వ్యక్తికి కుడికాలు తీసేయడం జరిగింది. కాలు తీసివేయడంతో ఆ కుటుంబం జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు మేమున్నామంటూ ముందుకు వచ్చి దాతల నుంచి విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి మూడు నెలలకు సరిపడా కిరాణా సామాగ్రిని అందజేశారు . ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ తమకు మూడు నెలలకు సరిపడా నిత్యవసరాల సరుకులు మరియు 50కేజి, 25కేజీ ల బియ్యం ప్యాకెట్లు,కొత్త బట్టలు అందజేయడం జరిగిందని.భాదితుడు నేను అడిగిన వెంటనే సహాయం చేసిన ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందరరేగా గ్రూప్ సభ్యులు కార్యక్రమానికి సహకరించిన దాతలు దొనపాటి యాగంటి రెడ్డి ,లాయర్ బాబు (ముల నాగేశ్వర్ రెడ్డి) బత్తుల నారాయణ రెడ్డి,సంగు శంకశ్వర్ రెడ్డి,బోర్ వెల్ వెంకటేశ్వర్లు,సంగం హోటల్ హైదర్,నాని,వలి,గోల్డ్ అంజాద్,ఫైర్ ఆఫీసర్ కరీముల్లా,పాలిటెక్నిక్ కళాశాల అన్సర్,టీచర్ ముజీబ్,చాంద్,డాక్యుమెంట్ రైటర్ రామకృష?,ఖాజా (అన్ను),అలీ కంప్యూటర్స్,డాక్టర్ కుమార్,ఫ్రూట్ ఇక్బాల్ స్టేట్ బ్యాంక్ హరి,మూడు అంగళ్ళు రాజేంద్ర,ఫ్లిప్కార్ట్ రసూల్,అడ్వకేట్ మాబాషా,కొండపేట చోటు,గౌరీశంకర్ హోటల్ ప్రభాకర్, చిన్ని,రాకేష్ దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,సాయిరాం,నగేష్,ఉదయ్,పబ్జి కుర్రాడు,మౌలా,జాకీర్,అత్తార్ అన్ను,రామక్రిష?, సందీప్,ఇద్రుస్,రఫీ, చరణ్,నస్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

## చిలకలూరులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ..

అళ్లగడ్డ ప్రతినిధి మార్చి 28 పల్లె వెలుగు రుద్రవరం మండలం చిలకలూరులో శుక్రవారం రాత్రి ముస్లింలు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. గ్రామ మైనార్టీ టీడీపీ నాయకుడు ముళ్ళ రజాక్ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముళ్ళ రజాక్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నగర పంచాయితి సర్వ సభ్య సమావేశం.

### ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించండి.




బేతంచెర్ల మార్చి 28(పల్లె వెలుగు ). బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం నందు శుక్రవారం నాడు బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి అధ్యక్షతన నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో నగర పంచాయితి వార్డు కౌన్సిలర్లు, అధికార సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. దినదినం కాలుష్యం పెరిగి పోతున్న ఈ రోజుల్లో,కాలుష్యాన్ని తగ్గించుట కొరకు మన మందరమూ మొదటగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా వాడకపోవడం మంచిదని,పర్యావారణాన్ని మన వంతుగా కాపాడిన వారామవుతామని అన్నారు.మనం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిస్తూ, ప్రజలకు అవగాహన కలిస్తూ, ప్లాస్టిక్ నిర్మూలనకు బాట వేసిన వారమావుతామని చైర్మన్ సిహెచ్. చలంరెడ్డి అన్నారు . అందరమూ కలిసి ఇంటి పన్నులు, కొలాయి పన్నులు ప్రజలు కట్టే విధంగా ప్రజలకు తెలియజేస్తూ ప్రజలతో మమేకమై నగరాభివృద్ధికి పాటు పడాలాన్నారు అనంతరం గత సమావేశంలో నిర?యం చేసిన అభివృద్ధి పనులపై సంభంధిత అధికారులు, సమావేశనికి హాజరైన వార్డు కౌన్సిలర్ సభ్యలకు చదివి వినిపించడం జరిగింది.

# బీడు భూముల్లో ఉద్యాన పంటలు ప్రోత్సహించాలి




**-రైతుల పెట్టుబడి తగ్గాలి....తలసరి ఆదాయం పెరగాలి**

**-డ్రోన్ టెక్నాలజీ వినియోగం పెరగాలిలి**

**-డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు):జిల్లాలో ఖరీఫ్ చివరలో 2 లక్షల ఎకరాల్లో మూడు నెలలు సెనగ పంట సాగుకు మాత్రమే పరిమితమై మిగిలిన కాలాన్ని వ ృధాగా ఉంచుతున్న బీడు భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో నాణ్యమైన ఉల్లి, మిర్చి, పసుపు పెంపకం కోసం హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష?, మార్క్ ఫెడ్ డిడి హరినాథ్ రెడ్డి, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మహానంది హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.ముత్యాలనాయుడు, కిషోర్ కుమార్, యాగంటిపల్లె క ృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, ఐటిసి సంస్థ మేనేజర్ విషు?వర్ధన్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి వెంకట్ గౌడ్, ఎఫ్పిఓలు, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఖరీఫ్ చివరిలో మూడు నెలలు మాత్రమే 2 లక్షల ఎకరాల్లో సెనగ పంట వేసి తర్వాతి 9 నెలల సమయమంతా బీడు భూములుగా వదిలేస్తున్నారని సంబంధిత భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. సదరు మండలాల జీవన ప్రమాణాల కంటే ఇతర మండలాల తలసరి ఆదాయం ఎక్కువగా వుంటోందన్నారు. దీంతో రైతాంగంతో పాటు జిల్లా అభివ ృద్ధికి నష్టం వస్తుందని సంబంధిత భూముల్లో ఉద్యాన వాణిజ్య పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 43 శాతం అభివ ృద్ధి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారానే రంగాల పైనే ఆధారపడి ఉందని కలెక్టర్ తెలిపారు. అలాగే సర్వీసు విభాగం నుండి 39 శాతం, పరిశ్రమల నుండి 18 శాతం అభివ ృద్ధికిదోహదపడుతున్నాయన్నారు. ప్రధానంగా ఉద్యాన శాఖ నుండి 7వేల కోట్లు,పశు సంవర్ధక శాఖ నుండి మరో 7 వేల కోట్లు, వ్యవసాయ శాఖ నుండి 3 వేల కోట్లు, చేపల పెంపకం ద్వారా వెయ్యి కోట్లు వెరసి మొత్తం 17 వేల కోట్లు జిల్లాకు గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ గా ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో 17 వేల కోట్ల నుండి 22 వేల కోట్ల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటూ రైతుల పెట్టుబడి తగ్గించి తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఉద్యానవన పంటల పరంగా మామిడి, మిరప, పండ్లు జిల్లా అభివ ృద్ధికి తోడ్పడుతున్నాయని... అదే విధంగా పూల మొక్కల పెంపకానికి సంబంధించి 5 వేల ఎకరాల్లో చామంతి, వెయ్యి ఎకరాల్లో మల్లె, ఐదు వందల ఎకరాల్లో గులాబీ పంట వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎకరాకు 26 మెట్రిక్ టన్నుల అరటి దిగుబడి ఉంటే అదే బంచ్ ప్రొటెక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. చిరుధాన్యాలు చక్కగా ప్రాసెసింగ్ చేసి బ్రాండింగ్ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు అవసరానికి మించి యూరియా వెయ్యడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందన్నారు. ఇందుకోసం డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాయిల్ రేక్లమేషన్ చేయడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అవసరాన్ని మించి పంటకు



నీరు ఇవ్వడం వల్ల భూమిలో ఉన్న మైక్రో న్యూట్రియెంట్స్ నిల్వ ఉండే అవకాశం ఉండదన్నారు. గతంలో దొరికిన మాదిరిగా కూలీలు దొరకడం లేదని అందుకు డ్రోన్స్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో 400 హెక్టార్లలో పామ్ఆయిల్ పంట వేయడం జరిగిందని అందుకు రైతులు కూడా పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రక ృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల వల్ల తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అందుకు పోస్ట్ హార్వెస్టింగ్ ద్వారా చర్యలు చేసుకోవాలని, అందుకు ఖరీఫ్ లో ఉన్న పంటను నిల్వ చేసుకొని రబీలో అమ్మడం ద్వారా ఎక్కువ శాతం రాబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు నిల్వ, డ్రయింగ్, కోల్డ్ స్టోరేజ్స్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహానంది ఆలయంలో దేవునికి వాడిన పూల ద్వారా అగరబత్తీలు తయారు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పండించిన పంటలకు వాల్యూ యాడ్ చేయడం, డ్రిప్ ఇరిగేషన్, పండ్ల తోటల పెంపకం విస్తృతంగా చేపడితే జిల్లా ముందంజలో ఉండే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో సుమారుగా 4.5 లక్షల పశు సంపద ఉందని తద్వారా పాడి పరిశ్రమను అభివ ృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. భూములను ఖాళీగా ఉంచకుండా పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల పెంపకాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అంతకుముందు వివిధ యూనివర్సిటీల శాస్త్రవేత్తల పంట పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహానంది బనానా ఫార్మర్ సొసైటీ, బొల్లవరం ఫార్మర్ కమిటీ సభ్యులైన హుస్సేన్, అనురాధను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

## అనుమానంతో భార్యను హతమార్చిన భర్త..





పల్లె వెలుగు వెలుగోడు : మండలం తిమ్మనపల్లె గ్రామంలోఅనుమానంతో భర్త భార్యను హతమార్చిన సంఘటన జరిగింది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భర్త చిన్న మధు క ృష? పోతిని తన భార్య పశువుల లక్ష్మీదేవి ( 35 ) సంవత్సరాలు పై గొడ్డలి కామాతో తలపై కొట్టగా బలమైన రక్త గాయమై అక్కడికక్కడే చనిపోయినది వెలుగోడు ఏఎస్ఐ షేక్షావలి తెలిపారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నదని అన్నారు. మ ృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ




ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 28 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 90 మంది పారిశుద్య కార్మికులకు డిటర్జెంట్ సబ్బులు, కొబ్బరి నూనె, తదితర నిత్యావసర వస్తువులను శుక్రవారం సాయంత్రం అధికారులు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వము పారిశుద్ధ కార్మికుల కోసం సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ఆర్య వైశ్యులకు కిట్ల పంపిణీ...



పల్లె వెలుగు వెలుగోడు: పేద ఆర్య వైశ్యులకు ఉగాది పండుగ సందరరేగా కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ ఆధ్వర్యంలో 40 కిట్లను పట్టణంలోని వాసవి కాంప్లెక్స్ నందు శుక్రవారం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బచ్చు రాము, వెలుగోడు మండల మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బళ్ళాని వెంకట సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి సంజీవ రాయుడు, ఎల్ నాగార్జున, ఎల్ మల్లికార్జున, టి రవి ప్రసాద్ , టి సుమంతు, టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెరుగైన పొదుపు చేయడం పై విస్తృత అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీప్ బ్యూరో మార్చి 28, పల్లె వెలుగు

జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపాదులను ఏర్పాటు చేయటంతో పాటు, పొదుపు చేయడంపై విస్త ృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇటీవల అమరావతిలో జరిగిన ముఖ్యమంత్రి కలెక్టర్ల కానారేన్స్ లో జిల్లాకు సంబంధించి ప్రస్తావించిన అంశాలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపాదులను ఏర్పాటుచేసి, సంపాదనను పొదుపు చేసుకోవడం ఎలాగో పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలన్నారు. మహిళా గ్రూపులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ రణాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కొంతమంది భవిష్యత్తు అవగాహన లేక పొందిన రుణాలతో విలాసవంతమైన వస్తువులను కొనడం, వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులను అప్పులను చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఏదైనా కార్యక్రమం చేస్తున్నప్పుడు ఆడంబరాలకు పోకుండా ఖర్చు చేయడం అలవాటు చేసుకుంటే, పొదుపు వలన భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించాలని ఎక్కువ డబ్బును ఫీజులు రూపేనా చెల్లించి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇంజనీరింగ్ వంటి కోర్సులు కన్నా ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు తక్కువ ఖర్చుతో పూర్తి అవడమే కాకుండా, ఉద్యోగ అవకాశాలు నూరు శాతం ఉన్నాయని ఈ విషయమై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, డి ఆర్ డి ఏ, పరిశ్రమలు, డ్వామా, మున్సిపల్ శాఖలలో జరుగుచున్న కార్యక్రమాలపై ప్రధానంగా ప్రస్తావించారు. వ్యవసాయం, హార్టికల్చర్ వేస్టేజ్ ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఆలోచన చేయాలన్నారు. కొబ్బరి పీచు ద్వారా బై ప్రొడక్షన్ తయారుచేసి మార్కెటింగ్ కు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కోనసీమలో ఉన్న కోకోనట్ బోర్డుకు కొబ్బరి రైతులను తీసుకొని వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు నవధాన్యాలతో మూడోవ పంటను వేసి భూసారాన్ని పెంపొందించేలా చూడాలన్నారు. 25 శాతం ప్రజలు స్థానికంగా వినియోగించే ధాన్యము రకాలను పండించాలన్నారు. గేదెలు, ఆవులు ద్వారా వచ్చే పేడను కంపోస్ట్ గా వినియోగించి, తద్వారా వాటి యజమానులకు ఆదాయం సమకూర్చాలన్నారు. సాధ్యమైనంత ఎక్కువ కాటిల్ షెడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారిని ఆదేశించారు. ఎంతమందికి పశువులు ఉన్నాయి, ఇంకా ఎంతమందికి పశువులు అవసరం వివరాలను సేకరించి అవసరమైన వారికి పశువులను అందజేసేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. సరైన రీతిలో జిల్లాలో గుర్రపు డెక్క నుండి వర్మీ కంపోస్ట్, తదితర వస్తువులను రూపొందించడానికి పెద్ద ఎత్తున ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. హెూటల్స్ ఫంక్షన్ హాల్స్ లో పెద్ద మొత్తంలో వచ్చే వేస్ట్ ను డిస్పోస్ చేసేలా వారు వద్దనే కంపోస్ట్



ఫిట్స్ ను ఏర్పాటు చేసుకునేలా తీర్మానించి సదరు యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు. వేసవి వేడి గాలుల నుండి ప్రజలు రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్స్ బాయిలర్ యూనిట్స్ కూడా ఏర్పాటు చేసేలా చూడాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు ఎక్కువ డిమాండ్ ఉందని, జిల్లాలో పెద్ద మొత్తంలో పోలీ హౌసెస్, గ్రీన్ హౌసెస్ నిర్మాణాలకు ఎంటర్ పెన్యూర్స్ ను ప్రోత్సహించాలన్నారు. తద్వారా నాణ్యమైన ఫలాలు, కూరగాయలు, పువ్వులు ఉత్పత్తికి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు.సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఏ పి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఎవో జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి దేవేంద్ర కుమార్, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, పరిశ్రమ శాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ కే.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ జవ్వార్ హుస్సేన్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి అప్పారావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి చంద్ర శేఖర్ రెడ్డి ని కలిసిన అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి

### పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తాం : అక్కల రెడ్డి నారాయణరెడ్డి



అనంతసాగరం మార్చి 28 పల్లె వెలుగు : తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మరియు నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని నెల్లూరు లోని క్యాంపు ఆఫీస్ నందుఅనంతసాగరం మండల వైసీపీ నాయకులు అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందరరేగా పార్టీ యొక్క అభ్యున్నతి పై పలు చర్చలు నిర్వహించడం జరిగిందని ఈ సందరరేగా వైసీపీ నాయకులు అక్కల రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అందరు నాయకులు కార్యకర్తలు కలిసి పార్టీని ముందుకు తీసుకుపోయే విధంగా పార్టీ యొక్క అభ్యున్నతికి క ృషి చేసేందుకు దోహదపడతామని ఈ సందరరేగా వారు అన్నారు. వారివెంట అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు.

## విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. మార్చి 28 . (పల్లె వెలుగు ):జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో ఉగాది ఉత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ విషు? చరణ్, డిఆర్ ఓ రాము నాయక్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగువారి ప్రతిష్టాత్మక పండుగ అయిన విశ్వావసు నామ ఉగాది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ రోజు పంచాంగ శ్రవణము, కవి సమ్మేళనము, పురస్కారాల ప్రధానము, సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు, మామిడి తోరణాలు అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలను చేపట్టాలన్నారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి మంచి కంఠ స్వరం గల పురోహితులను గుర్తించడంతోపాటు పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్ ను ఆదేశించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ జనార్దన్ రెడ్డిని ఆదేశించారు. కవి సమ్మేళనం, అష్టావదానం ఆకట్టుకునేలా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు, క్రీడలు, వైద్య, విద్య ఇతర సాంస్క ృతిక రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పురస్కార గ్రహీతలను గుర్తించి తీసుకురావాలని యువజన సంక్షేమ అధికారి, డీఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని డిఎస్ఓ ను సూచించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులతో పాటు త్రాగునీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులను ఆహ్వానించాలని నంద్యాల రూరల్, అర్బన్ తాసిల్దార్లను ఆదేశించారు.

# హిందువుల ఆరాధ్య దైవం గోమాత



**తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే భక్తి కార్యక్రమాలు నిర్వహించుట**

**భగవన్నామస్మరణ ముక్తికి సోపానం డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు ప్రతినిధి :-కొలిమిగుండ్ల మండలం రాఘవ రాజు పల్లె గ్రామంలో ఉగాది పండుగకు సందరరేగా నాలుగు రోజుల ముందే తెలుగువారికి కొత్త సంవత్సరం గురించిన తరువాత గ్రామంలో గోమాతను పూజించి, గోమాత యొక్క విశిష్టతను గ్రామంలోని ప్రజలు అందరికీ తెలిపి గోవులను సంరక్షించే బాధ్యత మన హిందువుల పైన ఉందని తెలుపుతూ భగవన్నామ స్మరణ ముక్తికి సోపానమని, సకల కలుషితాలనుండి దూరం చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు గత రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందరరేగా శు క్రవారం గోపూజ, కుంకుమార్చన మరియు హెూమము నిర్వహించారు. గత మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజనలు, గీతాప్రచారకులు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి. రఘురామయ్య, బి. దస్తగిరి, ఎస్.శివాంజ నేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ. భాస్కర్ రెడ్డి, ఎ. బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్





కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, యం.శ్రీని వాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డి, ఒ వెంకట ప్రసాద్, ఒ.రమేష్, అంబటి రమాదేవి, వెంకట నారాయణమ్మ, ఎ.భారతి, జె.జయమ్మ,ఎ. పద్మ లక్ష్మి , పి.లక్ష్మీ, ఎస్.సావిత్రమ్మ, యం.రామలక్ష్మమ్మ, ఎ. సరోజ, బి. రాజేష్, ధర్మప్రచారకులు అంబటి చంద్రశేఖర్ రెడ్డి, రాముదు నాయక్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలుగువారి మొదటి పండుగ ఉగాది..

**నంద్యాల ప్రతినిధి. మార్చి 28 .పల్లె వెలుగు :**శిశిర ఎళీళీతువు ఆకులు రాలే కాలము. శిశిరం తరువాత వసంతం రుతువు వస్తుంది. చెట్లు పచ్చగా చిగుర్చి ప్రకృతి మనోహర శోభాయమానంగా వికసిస్తుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతూ వసంతానికి ఆగమనం పలుకుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ప్రత్యేకమైన పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు.తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు."ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం – తీపి , పులుపు, ఉప్పు, కారం, చేదు , వగరు,అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారు ప్రత్యేక చేసే ప్రసాదము. సంవత్సరం పొడుగునా జీవితం లో ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడ క పరమార్థాన్ని మనకు తెలియజేస్తుంది.. ఈ ఆరు రుచులు పచ్చడి కొరకు చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం మొదలగునవి వాడుతుంటారు. ఈ పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. ఈనాడు దేశంలో చాలా ప్రాంతాల్లో వైభవోపేతంగా జరుపుకుంటున్నారు. ఉగాదికి భారతదేశంలో ప్రత్యేకమైన స్థానమును సంతరించుకొని ఆనందోత్సవాలతో జరుపుకుంటున్న అటువంటి పవిత్రమైన పండుగ. హిందువులకు అత్యంత పవిత్రమైన ముఖ్యమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కరా?టక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కరా?టకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు "పుత్తాండు" అనే పేరుతో, మలయాళీలు "విషు" అనే పేరుతోను, సిక్కులు "వైశాఖీ" గానూ, బెంగాలీలు "పొయ్‌లా బైశాఖ్" గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ లో ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర?యాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ముఖ్యంగా రైతులు ఆ సంవత్సరం వర్షాల పరిస్థితి, ఏ పంట లాభదాయకము, రాశులు వారి స్థితిగతులు వాళ్ల పేర్ల ప్రభావాలు, తెలుసుకొని అనుగుణంగా వ్యవసాయ పనులు మొదలుపెడతారు.ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది.రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది– పర్వదినం. ఉగాది పండగ ఆధ్యాత్మికంగా ఇలా వివరించబడింది.వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారధారియైన విష్ణు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. చైత్రశుక్లపాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్పబడుతుంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమినాడే పట్టాభిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది' ఉగాది స్వాగతం పలకాలి.అందరము.. తీపి గుర్తుల గత జ్ఞాపకాలు,వర్తమాన అంశాలను మూటగట్టి,కోటి వెలుగులు నింపేందుకు నూతన తేజస్సుతో కదలిరా...కాలగమనంలో మొదటి రోజు తెలుగువారికి అదే తొలి రోజు దిగంతాలు వ్యాపించెను మన ఖ్యాతి ఆ ఉషస్సుల కిరణాలు ప్రసరించ కదలిరా..మనిషి మనుగడ ప్రశ్నార్థకం అయ్యే విష సంస్కృతులు తోడయ్యే కుల మత మారణహోమం తొలగించి నవ సమాజ స్థాపనకు కదలిరా... రైతన్నల నిత్య వర్షలకు,బడుగు వర్గాల భవిష్యత్తుకు ధాన్యలక్ష్మి వారి చేతికందించి,ఇండ్లు కళకళలాడేలా దీవించ కదలిరా..ఆకాశాన హరివిల్లు గృహంలో విరబూయాలి గులాబీలు కొత్త పాత కలయికలతో కూనిరాగాలను వినిపించడానికి కదలిరా..ఆరు రుచుల ఉగాది పచ్చడి వైవిధ్యమైన గల జీవిత ప్రయాణం ప్రతి రుచిని ఆస్వాదించి కొత్త వసంతం నింపేందుకు కదలిరా..

మానవత్వపు తలపులు తట్టి హృదయములో శాంతిని నాటు మనిషిని మనిషిగా నిలబెట్టు చైతన్యం వాడికి జ్ఞానము ప్రసాదించ కదలిరా..మానవులకు ప్రసాదించు బుద్ధి చేసే పనిలో కలిగించే చిత్తశుద్ధి ఆదాయ వ్యయాలు కాదు కార్యసిద్ధి రాజు వై తోడు ఉండడానికి కదలిరా..ప్రకృతిని పచ్చగా సింగారించి నేల తల్లికి పచ్చల హారం తొడిగి వసంతుడితో వనవిహారం చేయించి ప్రకృతి ధర్మాన్ని తోడుగా తీసుకొనిరా..శ్రీ శుభకృత్ నామ సంవత్సరమా పచ్చడి మెతుకులతో కడుపు నింపినా ఆయురారోగ్యాలు ప్రసాదించి నీవున్నావనే తలంపు కలిగించ కదలిరా...

**కొప్పుల ప్రసాద్, తెలుగు ఉపన్యాసకులు, నంద్యాల,**

# ఉగాది మహోత్సవములు

**(శ్రీశైలం మార్చి 28 పల్లె వెలుగు )** ఉగాది మహోత్సవముల సందర్భముగా రెండవరోజైన నేడు (28.03.2025) శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత ఉదయం గం. 8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్ఠానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి. అదేవిధంగా అమ్మవారియాగశాలలో చండీహోమం జరిపించబడింది. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్ఠానములు జరిపించబడతాయి.

**కైలాసవాహనసేవ** ఈ ఉత్సవాలలో భాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను కైలాసవాహనసేవపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు జరిపించబడతాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. కైలాసవాహనంపై అధిరోహించిన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

**మహాదుర్గ అలంకారం** ఉత్సవాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి మహాదుర్గ అలంకారం గ్రామోత్సవం జరుగుతున్నాయి. అష్టభుజాలు గల ఈ దేవి శంఖం, చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం మొదలైన వాటిని ధరించి దర్శనం ఇవ్వనున్నారు. అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ షేప్, విక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కరా?టక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.



# అభయారణ్యంలో నీరులేక అలమటిస్తున్న వన్యప్రాణులు.



**పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 28** దేశంలో అతిపెద్ద అభయారణ్యం. కడప జిల్లా నల్లమల అడవులు. రోజు రోజుకు ఎండలు ముదురుతుండడంతో అడవుల్లో వన్యప్రాణాలు నీటి కోసం తల్లడిల్లుతున్నాయి. అరణ్యంలో ఎండల తీవ్రత పెరగడంతో మూగజీవాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. ఎండలు తీవ్రం కావడంతో గుక్కెడు నీటి కోసం అవి మైళ్ళ దూరం ప్రయాణం చేస్తున్నాయి. గొంతులోకి ఒక్క చుక్క నీరు కూడా దొరక్క వన్యప్రాణులు, పక్షులు గిల గిలా కొట్టుకుంటూ చనిపోతా ఉంటాయి .అలా ప్రాణాలు కోల్పోయిన వన్యప్రాణులు చూడగానే మనసుకు ఎంతో బాధ కలుగుతుంది .అదే విధంగా త్రాగేందుకు నీరు లేక , ఆహారం దొరక్క మూగజీవాలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాయి కొన్ని సార్లు ప్రాణాలను కూడా కోల్పోతా ఉంటాయి ........

"నేస్తం సేవా సంస్థ" ఆధ్వర్యంలో మైదుకూరు–పోరుమామిళ్ళ రహదారి నల్లమల అభయారణ్యం లోని ఎద్దడుగు కణం లో ఏర్పాటు చేసిన తొట్లను శుభ్రపరచి తొట్లకు నీరు నింపి ఆకలితో అలమటిస్తున్న వన్యప్రాణుల కోసం అరటిపళ్ళు, అందించడం జరిగింది......

ఈ కార్యక్రమానికి కర్నూలు యువభారత్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కీ. శే. రాగమాన్ రమేష్ గారి జ్ఞాపకార్థం యువభారత్ సేవా సమితి కోశాధికారి శశిధర్ రెడ్డి గారు ఆర్థిక సహకారం అందించారు....... ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి, ముడమాల చెన్నకేశవరెడ్డి,నాను బాల నరేంద్ర పాల్గొన్నారు... సమాజసేవలోజీ నేస్తం సేవా సంస్థ మైదుకూరు

# పండుగ రోజుల్లో సైతం పన్నులు చెల్లించవచ్చు

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? వెల్లడి**

**50% వడ్డీ రాయితీ ఈ నెల 31తో ముగింపు**

**ఉదయం 9 నుండి రాత్రి 9 వరకు పన్ను వసూళ్లు**

**కర్నూలు పల్లె వెలుగు..** ఈ నెల 30, 31వ తేదీల్లో ఉగాది, రంజాన్ పండుగ రోజుల్లో సైతం ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను ప్రజలు చెల్లించవచ్చని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి క్రిష? శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర?యం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 50% వడ్డీ రాయితీని ప్రజలు అధిక సంఖ్యలో వినియోగించుకుంటున్నారని, సెలవు దినాల్లో సైతం పన్నులను చెల్లించవచ్చని సూచించారు. ఆది, సోమవారాల్లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 వరకు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో సైతం పన్నులు చెల్లించవచ్చన్నారు. అదేవిధంగా ప్రజలు ఇంటి నుంచే పన్నులను డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా చెల్లించవచ్చని, వాట్సాప్ నెంబర్ 9552300009, పురసేవ యాప్, వెబ్‌సైట్ లలో చెల్లించవచ్చని అదనపు కమిషనర్ ఆర్జీవి కృష? వెల్లడించారు.



**ప్రత్యేక కౌంటర్లు ఇక్కడే:** 1. కల్లూరు వార్డు కార్యాలయం – 85వ సచివాలయం 2. జె.యస్.ఆర్. నగర్ (రైతు బజార్ సమీపంలో) – 62వ సచివాలయం) 3. బాలాజీ నగర్ – 104వ సచివాలయం

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న నారా భువనేశ్వరి

**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 28 :** కుప్పం పట్టణంలోని ఎం ఎం మహల్ లో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు శుక్రవారం ఏర్పాటు చేశారు. నారా భువనేశ్వరి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరికి పలహారాలు తినిపించారు. ముస్లిం సోదరులు నారా భువనేశ్వరి కి ఇఫ్తార్ విందు అందించారు. అనంతరం ముస్లిం సోదరులకు నారా భువనేశ్వరి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.





# ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శివరామిరెడ్డి భారీ మెజారిటీతో విజయం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 28 పల్లె వెలుగు"** ఆళ్లగడ్డ కోర్టు న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలలో సీనియర్ న్యాయవాది సి.శివరామిరెడ్డి అధ్యక్షునిగా విజయం సాధించారు. ఆయన తమ సమీప ప్రత్యర్థి సుబ్బరామిరెడ్డి పై 91 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా కే.నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీగా అంబటి గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా మురళీమోహన్, జాయింట్ సెక్రటరీగా షాహినా బేగం, కోశాధికారిగా వినోద్ కుమార్, లైబ్రరీ ఇన్చార్జిగా దాదా పీర్ తదితరులు ఎంపిక అయినట్లు ఎన్నికల అధికారి నాగేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

# 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి 74 లక్షల మంజూరు :కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



**భీమవరం చీఫ్ బ్యూరో : మార్చి 28, పల్లె వెలుగు** కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ చొరవతో 8 పీహెచ్సీల అభివృద్ధికి రూ.74 లక్షల మంజూరు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చొరవతో నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు 74 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని బీహెచ్ఈఎల్ సంస్థ ప్రతినిధుల బృందం శుక్రవారం స్థానిక విష్ణు కాలేజ్ సమావేశ మందిరం నందు నిర్వహించిన చెక్ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి తెలియజేయడం జరిగింది. కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విజ్ఞప్తి మేరకు తాము నరసాపురం నియోజకవర్గంలో వర్యటించామని, సరైన సదుపాయాలు, వైద్య పరికరాలు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సదుపాయాల కల్పనకు బీహెచ్ఈఎల్ సంస్థ నుండి 74 లక్షల రూపాయలు కేటాయించినట్లు బీహెచ్ఈఎల్ ఏజీఎం మీనా తెలిపారు.

# ఎండిపోతున్న వరి పంటలకు సాగు నీరు అందించండి





**మహానంది మార్చి 28 పల్లె వెలుగు :-** పంటలు చేతికొచ్చే సమయంలో సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కోటకొండ భాష, సిపిఎం నాయకులు మద్దిలేటి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని జంగిల్ స్వామి రస్తా సమీపంలోని కుంట కింద రైతులు సాగు చేసే వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలం ప్రారంభంలో సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయి బీటలు వారుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులకు సాగునీటి కొరత లేకుండా చూడాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, సాగునీరు ఇచ్చి అన్నదాతలను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు నాగేంద్ర, నాగార్జున, మోహ్రాజ్, జమీర్ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల అర్హతా సర్టిఫికేట్లు మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు డిస్ప్లే చేయండి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ . శాంతికళ**



**కర్నూలు పల్లె వెలుగు..** కర్నూలు పట్టణం లోని మేడికవర్ హాస్పిటల్ మరియు శివాని హాస్పిటల్ లను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ %ు%. శాంతికళ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రం నందలి రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ పరిశీలించడం జరిగినది. జిల్లా లోని హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రాల యాజమాన్యం రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని, వైద్యుల అర్హతా సర్టిఫికేట్లు మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు డిస్ప్లే చేయాలని మరియు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అట్లు లేని యెడల %ూూూవిజ% మరియు %ూజ ు.ూనీజు% చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. హాస్పిటల్ మరియు స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ కొరకు అన్ని అర్హతా ప్రమాణాల ప్రకారం ఆన్లైన్ నందు అప్లై చేయవలెనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో %ఇజుూమీ% శ్రీనివాసులు శెట్టి , డిప్యూటీ డెమో చంద్రశేకరరెడ్డి ఆరోగ్య విద్యాబోధకురాలు పద్మావతి , మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత , ప్రాజెక్టన్సిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు నమస్కారం

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు... ప్రతినిధి మార్చి 28** రేపు అనగా తేదీ 29-03-2025 శనివారం నాడు తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా %మీూా% నంద్యాల వరదరాజులురెడ్డి గారి అధ్యక్షతన టిడిపి వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారికి పూలమాలలు సమర్పించిన అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగును కావున నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాను

సమయంబీ ఉదయం 9:00 గంటలకు

వేదిక బీ %మీ=% సర్కిల్ (విగ్రహం వద్ద) పొట్టిపాడురోడ్డు

మీ. ... నంద్యాల వరదరాజులురెడ్డి

టిడిపి %మీూా% వారి కార్యాలయం, ప్రొద్దుటూరు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా బలపడాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

పాలకోడేరు: చీఫ్ బ్యూరో మార్చి 28,. పల్లె వెలుగు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థికంగా బల్పడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకోడేరు మండల సమైక్య భవనం నందు నిర్వహిస్తున్న బ్యూటిషన్ కోర్సును పరిశీలించి , బ్యాంకు లింకేజీ, ఉన్నతీకరణపై ఎస్ హెచ్ జి మహిళలకు సర్ఫ్ ద్వారా అందజేస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డిఆర్డిఎ, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యూటిషన్ కోర్సును జిల్లాలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం పీఎంఈజిపి పథకం ద్వారా రూ.10 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణ సదుపాయాన్ని అందజేయనున్నారని, దీనితో బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. జిల్లాలోని ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసి జిల్లా అంతటికి ఒక్కొక్క పథకానికి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, అలాగే ఇంకొక మండలంలో చెఫ్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బ్యూటిషన్ శిక్షణను నిబద్ధత పూర్తిచేసి, లేటెస్ట్ ఎక్విప్మెంట్ తో నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. కష్టపడితే ఫలితం ఉంటుందని, మీ కాళ్ళ మీద మీరు స్వయంగా నిలబడే శక్తిని ఆర్థికంగా సంపాదించు కోగలుగుతారన్నారు. బ్యాంకు లింకేజీ, ఉన్నతీకరణపై ఎస్ హెచ్ జి మహిళలకు సెర్ప్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని 4 వేల మందికి అందజేయడం జరుగుతుందని, వారు మండల, గ్రామస్థాయిలో గ్రూపులకు శిక్షణ అందజేస్తారన్నారు. గ్రూపులో ప్రధానంగా బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగంపై గ్రూపుల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. రుణాల ద్వారా పొందిన నగదుతో ఏయే యూనిట్లు స్థాపించవచ్చు, డబ్బులు ఎలా పొదుపు చేసుకోవాలి తదితర అంశాలను వివరించాలన్నారు. ప్రధానంగా జీవనోపాధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. ఆడంబరాలకు దూరంగా పొదుపును




ప్రారంభించి ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్ సరళ మాట్లాడుతూ పేద మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అనేక రుణాలను మంజూరు చేస్తుందన్నారు. వాటిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు కృషి చేయాలన్నారు. పేద మహిళల సమాచారాన్ని సేకరించి జీవనోపాదుల యాప్ నందు పొందుపరచడం జరుగుతుందని, ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తహసిల్దార్ విజయలక్ష్మి, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ఐ టి ఓ డి సి 2 కే 25 కాలేజ్ డే ఘనంగా



ప్రొద్దుటూరుపల్లె వెలుగుప్రతినిధి మార్చి 28 ఎస్సారైటీ లో ఒడిస్సి 2కె25 సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు 28/03/2025 న ఒడిస్సీ 2కె25(కాలేజీ డే) ఘనంగా నిర్వహించడము జరిగినది అని ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి గారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ గారు,గౌరవ అతిధిగా ప్రొద్దటూరు తహిసీల్దారు గంగన్న,రాజేశ్వరి బి.ఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.బాలిరెడ్డి,సాయి రాజేశ్వరి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రామానుజమ్మ గార్లు విచ్చేయడము జరిగినది.అనంతరము వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి అతిధులకు విద్యార్థులకు స్వాగతము పలికారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి సాయి శ్రీ గారు మాట్లాడుతూ జీవితములో విజయాలు సాధించాలనే ఒక లక్షాన్ని నిర్దేశించుకోవాలని ఇది కేవలము క్రమశిక్షణ హార్డ్ వర్క్ ద్వారానే సాధించవచ్చు అని,సోషల్ మీడియా,ఇంటర్నెట్ ను మనకు ఉపయోగపడే చాలా విషయాలు నేర్చుకోవడానికి మాత్రమే ఉపయోగించడము ద్వారా విజయాన్ని సాధించగలం అని అన్నారు.ప్రొద్దటూరు తహిసీల్దార్ శ్రీ గంగన్న గారు మాట్లాడుతూ మీలో చూస్తున్న ఉత్సాహాన్ని,ఉత్తేజాన్ని చూస్తుంటే నా వయసు 61 నుండి 16 కు తగ్గిందా అనే అంత వాతావరణము కనిపిస్తుంది అని అన్నారు. చైర్మన్ మాట్లాడుతూ ఏ వయసులో చేయాల్సిన పని ఆ వయసులో చేయాలనీ అంతకుమించి బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి చేరుకోవాలని అన్నారు.కరస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి మాట్లాడుతూ సమాజము బాగుంటే మనము బాగుంటాము అని ఎక్కడ ఎవర్ని బాధపడకూడదని అన్నారు.వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి చైర్మన్ సెక్రటరీ ప్రిన్సిపాల్ కృషి మరియు అధ్యాపకుల భోధన వళ్ళ రెండు లక్షల వేతనం ఇవ్వబడే కళాశాల నలభై లక్షల వేతనాలు ఇవ్వగలిగే దశకు అభివృద్ధి చెందింది అని అన్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2009 లో 80 మందితో మొదలైన అప్పటి బిట్స్ కలశాల 2016 లో ఎస్సారైటీ పేరుతో అభివృద్ధి దిశగా పయనించి 2023 లో ఎన్బీఏ,నాక్,అటానమస్ పొంది విద్యార్థుల ఉద్యోగ అవకాశాల కొరకు 36 కంపెనీలతో ఎంఓయూ చేసుకోవడము జరిగినది అని 2024 లో జాతీయ స్థాయిలో ఏఏఏ రాంక్ సాదించడము జరిగినది అని జిల్లాలో ఎన్ఐటిటిటిఆర్,ఒపి జిందాల్ తో ఎంఓయూ చేసుకున్న ఘనత మా కళాశాలకే చెందింది అని నేడు 2400 మంది విద్యార్థులతో కలశాల నిర్వహించబడుతుంది గర్వాంగా చెప్పగలుగుతున్నాను అని అన్నారు.కాలేజీ డే సందర్భంగా నిర్వహించిన క్రెడలలో గెలుపొందిన వారికీ బహుమతులు,2025 మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు అవార్డు సర్టిఫికెట్స్ అందజేయడము జరిగింది అని అన్నారు .అనంతరము విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,డాన్సులు అలరించాయి.కార్యక్రమములో హెచ్.ఓ.డి లు,అధ్యాపకులు పాలొగనాదము జరిగినది అని అన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం



**సర్వ మానవాళి సుఖ సంతోషాలు**
**రంజాన్ ప్రార్థనల ముఖ్యోద్దేశ్యం**
**ఉపవాస దీక్ష ద్వారా మానసిక,**
**శారీరక పవిత్రత**
**ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా**
**కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

ఏలూరు చీఫ్ బ్యూరో మార్చి , 28 :పల్లె వెలుగు సర్వ మానవాళి సుఖ సంతోషాలు రంజాన్ ప్రార్థనల ముఖ్యోద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక గిరిజన భవన్ లో మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన 'ఇఫ్తార్' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత చేకూరుతుందన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఓర్పు, సహనం, ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నది రంజాన్ ఉపవాస దీక్షల ప్రధాన సందేశమన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిస్తాయన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాదని , వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేసిన చిన్నారులతో, ముస్లిం మత పెద్దలతో కలిసి 'ఇఫ్తార్' విందులో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ కె. విజయరాజు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎన్ .ఎస్. కృపావరం, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జిల్లా బి.సి సంక్షేమాధికారి నాగరాణి, బిసి కార్పొరేషన్ ఈడీ పుష్పలత, ఎస్.సి., కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ పి . నాగార్జునరావు, వ్యవసాయ శాఖ జేడీ హబీబ్ భాషా, సెట్ వెల్ మేనేజర్ ప్రభాకర్, ముస్లిం మతపెద్దలు, ప్రభృతులు పాల్గొన్నారు.



## పోలీసు స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు



సిరివెళ్ల. పల్లె వెలుగు) మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిఐ వంశీధర్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది మరియు రంజాన్ పండుగలు దగ్గరలో ఉన్నందున ప్రతి ఒక్కరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. రెండు పండుగలు ఒకే సమయంలో ఉన్నందున హిందూ ముస్లింలు వారి వారి పండుగలను నిర్వహించుకోవాలని ఎలాంటి గొడవలకి వెళ్లకూడదని తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించిన, గొడవలకు పాల్పడిన, మతవిదేశాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఘనంగా ఇఫ్తార్ వేడుకలు

**మహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి సూర్తిదాయకం.**
**ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శుభాకాంక్షలు తెలియజేశారు**
**జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు.**
**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.**
**ముందస్తు (ఈద్ ముబారక్) రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన ప్రముఖులు**

కర్నూలు పల్లె వెలుగు.....మహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి సూర్తిదాయకం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.శుక్రవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ,జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాంబాబు,కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,మైనారిటీ సంక్షేమ అధికారి సబిహ పర్వీన్, ముస్లిం మతపెద్దలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ పండుగ నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఆ పథకాలను ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మసీదులోని మౌజర్లు , ఇమామ్లు కు, గత ప్రభుత్వ హయాంలో రూ 3000, రూ 5000 ఉండేది కానీ ఇప్పుడు రూ 5000, రూ10000 చేయడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం యూనివర్సిటీ కి అన్ని ఏర్పాట్లు చేయగా గత ప్రభుత్వం ముస్లిం యూనివర్సిటీకి ఏమాత్రం నిధులు కేటాయించలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముస్లిం యూనివర్సిటీ పూర్తిచేసే చర్యలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి దాదాపు 4000 కోట్లు కేటాయించగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 5300 కోట్లు అనగా అదనంగా 1300 కోట్ల బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున కర్నూలు జిల్లా ప్రజలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం భాగ్యంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని తెలియజేశారు.ఈ రంజాన్ మాసాన్ని మనం ఎంత పవిత్రంగా జరుపుకుంటామో అందరికీ తెలిసిన విషయం అని శాంతి,



సౌభాతృత్వం గురించి మహమ్మద్ ప్రవక్త మనకు అందరికీ చెప్పిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ వారి సూర్తితో మనం అందరం కూడా సమసమాజ నిర్మాణానికి , మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని అందరికీ తెలియజేసుకుంటూ వారిని గౌరవించుకుంటూ అల్లాహ్ కు ప్రార్థన చేసుకోవడానికి అవకాశం ఇచ్చిన మీ అందరికీ కూడా ప్రభుత్వ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా యంత్రాంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం మత పెద్దలు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మంత్రి టీజీ భరత్ మరియు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఇఫ్తార్ సందర్భంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు.కార్యక్రమంలో పట్టణ డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, జాయింట్ డైరెక్టర్ పశు సమర్థక శాఖ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎస్ఏపీ క్యాంప్ డిఎస్పి మహబూబ్ బాషా, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కే ఈ సి సెక్రటరీ సాగర్ రాజ్ జన్మదిన వేడుకలు

### - ప్రభుత్వ బాలుర వసతి గృహం కు ఆర్ఓ ప్లాంట్ వితరణ




చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మార్చి 28 : కుప్పం ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ సాగర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... బిసిఎన్ విద్యా సంస్థలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తన పైన చూపిస్తున్న ప్రేమ ఎంతో విలువైందని తెలిపారు. విద్యాసంస్థల చదివినవారు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోను, ప్రభుత్వ సంస్థలలోనూ పనిచేస్తున్నారన్నారు . అనంతరం సాగర్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కుప్పం ప్రభుత్వాసుపత్రిలో, కుప్పం డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా.హరిప్రియ ఆధ్వర్యంలో సుమారు 30 యూనిట్ రక్తాన్ని దానం చేశారు. అలాగే కుప్పం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం కు ఆర్వో ప్లాంట్ వాటర్ ప్యూరిఫైయర్ సాగర్ రాజ్ వితరణ చేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహమునకు ఆర్ఓ ప్లాంట్ వాటర్ , మోటర్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిసియన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకీ ఉత్సవం

మహానంది ,మార్చి 28 పల్లె వెలుగు:- మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల పల్లకీ ఉత్సవాన్ని సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం భక్తుల శివనామస్మరణ నడుమ ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకురాలు దేవిక,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



### సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మహానంది మార్చి 28 పల్లె వెలుగు:- గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలంలోని అల్లినగరం,సీతారామపురంమసీదుపురం గ్రామాల్లోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్,మంత్రి లోకేష్ ఆద్వర్యంలో మరిన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేసి చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,తెలుగుదేశం పార్టీ మహానంది మండల అధ్యక్షుడు ఉల్లి మధు,ఎంపీడీవో మహబూబ్ దౌల,ఏఈ ప్రభాకర్ రెడ్డి,మసీదుపురం టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,ఆర్.ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష,తదితరులు పాల్గొన్నారు.



## పాణ్యం మార్కెట్ యాడ్ చైర్మన్గా అంగజాల గీత ఎంపిక దుర్వేసి గ్రామం గడివేముల మండలం



పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం దుర్వేసి గ్రామానికి చెందిన టిడిపి కృష? యాదవ్ టిడిపి పార్టీలో గుర్తింపు పొందిన సందర్భంగా తనదైన వంతు కృషి చేస్తూ పార్టీకి గుర్తింపు తెచ్చిన ప్రజలలో మండలాలు పొందిన సందర్భంగా కూటమి ప్రభుత్వము ఆయన గుర్తించి ఆయన సతీమణికి అంగజాల గీత ఆమెకు పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి లో స్థానం కల్పించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ మరియు పందెం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారికి వారి ఆశీస్సులతో మరియు మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి మరియు మండల మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ఈ పదవి లభించినందుకు పార్టీ తరపున రైతులకు ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు మండల ప్రజలు గ్రామ ప్రజలు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ... సిరివెళ్ల మండలం నల్లమల కొండల్లో వెలసిన శ్రీ సర్వ నరసింహస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారితో సర్వ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేయించి సన్మాన కార్యక్రమం చేసిన ఆలయ అర్చకులు..**



# బనగానపల్లె కేంద్రంగా మైనింగ్ మాఫియా







## ఏళ్ల తరబడి కొనసాగుతున్న మైనింగ్ మాఫియా
## మైనింగ్ అక్రమార్కులను రాజకీయాలకు వాడుకుంటూ పదవులు చేపడుతున్న నాయకులు

**బనగానపల్లె మార్చి 28 పల్లె వెలుగు** బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలు ఉన్నాయి బనగానపల్లె అవుకు కొలిమిగుండ్ల సంజామల కోవెలకుంట్ల ఈ మండలాల్లో బనగానపల్లె కొలిమిగుండ్ల అవుకు ప్రాంతాల్లో ప్రక ృతి సిద్ధంగా అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి. నాపరాయి, తెల్ల రాతి పలకలు, సున్నపురాయి, డోలమైట్, రోడ్డు మెటల్, ఇనుప రాతి నిక్షేపాలు ఉన్నాయి. ఇందులో 5000 ఎకరాలలో ప్రభుత్వ భూములు ఉండగా, 66 హెక్టార్లలో పట్టా భూములు, 91 హెక్టార్లలో ఫారెస్ట్ భూములు ఉన్నాయి బనగానపల్లె డివిజన్లో మొత్తం 2961 హెక్టార్లలోమైనింగ్ కొనసాగుతున్నది. అయితే 5000. ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో గ్రామాల్లోని పెత్తందారులు లీజ్ లు పొంది తరతరాలుగా వాటిని అనుభవిస్తూ పేదకూలిల మీద పెత్తనం చేస్తూ ఆర్థికంగా, రాజకియంగా నిలదొక్కొని గ్రామంలో పెత్తనం చెలాయిస్తూ ఎదురు తిరిగిన వారిని తుద ముట్టిస్తున్నారు

**రాజకీయ నాయకులకు అండ** ఎన్నికల సమయాల్లో రాజకీయ నాయకులు గ్రామాల్లోని పెత్తందార్లపై ఆధారపడి వారి చేత ఓట్లు సంపాదించుకొని పదవులు దక్కించుకుంటున్నారు. వారి అవసరం మేరకు మైనింగ్ అధికారులను పోలీసు వారిని వారు చెప్పినట్టు వినేలా నాయకులు వారికి ప్రోత్సాహం ఇస్తున్నారు దీంతో గ్రామాల్లోని పెత్తందారులు గ్రామాల్లో అడ్డు అదుపు లేకుండా అక్రమంగా మైనింగ్ త్రవ్వకాలకు పాల్పడుతూ దేవాలయ భూములను సొసైటీ భూములను,వక్ఫ్ బోర్డ్ భూములను కాజేస్తున్నట్లు ఆయా సంఘాల బాధితులు వాపోతున్నారు. పలుకూరు గ్రామంలోని 308 సర్వే నంబర్లో శివాలయానికి చెందిన మాన్యం భూములుగా ప్రభుత్వము కేటాయించారు. అయితే గ్రామానికి చెందిన వ్యక్తి దేవాలయ భూములలో అక్రమంగా చొరబడి నాపరాతిని వెలికి తీస్తూ అడ్డు చెప్పిన వారిని అంతు చూస్తామని బెదిరించడం దురాశలాడటం జరుగుతుందని ఊరు గ్రామస్తులు దేవాలయ అర్చకులు భాస్కరయ్య వాపోయారు రాజకీయ కక్షలకు ఆజ్యం పోస్తున్న మైనింగ్ మాఫియా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా ఉన్న నాయకుని పెత్తనం గ్రామాల్లో కొన సాగుతూ ఉండడంతో రాజకీయ కక్షలు మొదలవుతున్నాయి గతంలో రామక ృషా?పురం గ్రామంలో ఈ మైనింగ్ వ్యవహారంలోనే రెండు హత్యలు జరిగాయి. ఇప్పటికైనా నాయకులు గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా క ృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు దేవుని మన్యంలో అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారు.. భాస్కరయ్య దేవాలయ పూజారి దేవుని మన్యం భూముల్లో అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నప్పటికీ ఇవి దేవుని మన్యం భూములని ఎంత వారించినప్పటికీ ఎవరువినడం లేదని పలుకూరు గ్రామ శివాలయ అర్చకులు భాస్కరయ్య వాపోయారు

# ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల్ రెడ్డి కామెంట్స్



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 28** నువ్వు నిజాయితీ నీతి లేకుండా డబ్బులు తీసుకుని చేసిన వ్యవహారం వల్లే ఇంత వ్యవహారమైంది రెండోసారి కూడా రాఘవేందర్ రెడ్డి కి అమ్ముకోవాలని రాచమల్లు చూడడం వల్లే గొడవ జరిగింది గోపవరం ఉపసర్పంచ్ రెండవసారి కొండయ్య కోడలకు ఇస్తానని చెప్పి రాఘవేంద్ర రెడ్డికి ఎలా ఇస్తావు రెండోసారి రాఘవేంద్ర రెడ్డి వద్ద డబ్బులు తీసుకున్నావ్ గొడవ జరిగినప్పుడు కుర్చీలు విరిగిపోయాయి ఈ సందర్భంలో అధికారి ఒత్తిడికి గురై అనారోగ్యం వల్ల గుండె నొప్పి ఉందంటే ఆస్పత్రికి తీసుకెళ్లారు కలెక్టర్కు ఎన్నిక వాయిదా వేయడానికి సంబంధం ఏముంది జిల్లాలోని రాజకీయ నాయకులను ఎందుకు పిలిపించుకున్నావ్

# అల్లా దయవల్ల అందరూ సుఖంగా ఉండాలి

## టిడిపి సీనియర్ నాయకుడు భార్గవరామ్,



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 28 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణం పెద్ద చింతకుంటలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు టీడీపీ నాయకులు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. చింతకుంటటీడీపీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు హర్షవర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు సీనియర్ టిడిపి నాయకుడు భార్గవ్ రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని .. ఆ అల్లా క ృప వల్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని భార్గవ్ రామ్ పేర్కొన్నారు. అనంతరం ఉపవాస దీక్షలలో పాల్గొన్న ముస్లింలకు భార్గవ్ రామ్ స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రాయిలి సోమయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించిన ము.కా.స నేతలు



**కేసముద్రం, మార్చి 28 పల్లె వెలుగు:** ఇనుగుర్తి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యులు, చిన్న ముప్పారం గ్రామ మున్నూరు కాపు సంఘ సభ్యులు రాయిలి సోమయ్య ఇటీవల మరణించగా శుక్రవారం సోమయ్య కుటుంబాన్ని మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు సందర్శించి సోమయ్య చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండల సంక్షేమ సంఘం తరపున రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి, సోమయ్య కుమారుడు రాయిలి ఉపేందర్ కు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అద్యక్షులు పింగిళి శ్రీను, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి ఆది చందు, మండల కమిటీ అడిట్ కావటి రవి, చిన్న ముప్పారం మున్నూరుకాపు సంఘం అద్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆది చందు, కామినేని హరిక ృష?, రాయిలి ఉప్పలయ్య, కామినేని సురేష్, కోటేశ్వర్లు, శేఖర్, సోమయ్య, రవి, అయ్యగారిపల్లి మున్నూరుకాపు సంఘం అద్యక్షులు మలిశెట్టి రవి, కామినేని బాలరాజు, బొల్లం చంద్రయ్య, రాయిలి ఉపేందర్, శ్రీను, సోమయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత పౌరులుగా దేశ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం

## ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంకై కృషి చేద్దాం
## ఎన్ హెచ్ ఆర్ సి. నేషనల్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపు
## ఘనంగా గ్రేటర్ హైదరాబాద్ లో ముఖ్య నాయకుల సమావేశం

**కోఠి (హైదరాబాద్) : పల్లె వెలుగు న్యూస్:–** ప్రతి ఒక్కరూ బాధ్యత గల భారత పౌరులుగా దేశాభివ ృద్ధి కోసం క ృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. హైదరాబాద్ కోఠి లోని బీసీసీఇ సమావేశ మందిరంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి అధ్యక్షతన జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా క ృషి చేస్తున్న తమ సంస్థలో విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావడం హర్షిస్తున్నామని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ద్వారా అవినీతి రహిత సమాజం కోసం రాజీలేని ఉద్యమ కార్యచరణ రూపొందించామని ఆయన అన్నారు. నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక రాష్ట్రాలలో తమ సంస్థ బలమైన నిర్మాణం చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ మాట్లాడుతూ ప్రతి మనిషి జ్ఞానం ద్వారా ఏదైనా సాధించవచ్చని జ్ఞానాన్ని మంచికి మాత్రమే ఉపయోగించుకోవాలని, చెడు మార్గాలకు ఉపయోగిస్తే అనర్ధాలు ఏర్పడతాయని, మనిషికి ఇతర జంతువులకు తేడా ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, మేడ్చల్, యాదాద్రి, హనుమకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు మర్రపు నాగార్జునరావు, ముక్కెర్ల బిక్షపతి, విసంపెల్లి




నగేష్, చారగొండ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఐడి కార్డ్స్ వింగ్ ఆవునూరి కిషోర్, యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఖైరతాబాద్ డివిజన్స్ అధ్యక్షులు కళ్యాణ్, మమత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలువురికి నియామక పత్రాలు అందించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా: అస్మత్ ఉన్నిసా, లయన్ మురళీ మనోహర్

గ్రేటర్ హైదరాబాద్ కమిటీ
అధికార ప్రతినిధిగా: ఎస్ వి సురేష్ రెడ్డి
ఉపాధ్యక్షులుగా: అర్జున్ సింగ్
సంయుక్త కార్యదర్శిగా: టి లావణ్య

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీలో స్వప్న, సంగీత, సునీత, ఉషారాణి తదితరులకు స్థానం కల్పిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

# వ్యాపారులు, మార్కెట్ అధికారులతో సమావేశమైన సిఐ సర్వయ్య.



**కేసముద్రం, మార్చి 28పల్లె వెలుగు:** కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్ బయట వ్యాపారస్తులు తమ వ్యాపార ప్రాంగణంలో నేరుగా కొనుగోళ్లు చేసే క్రమంలో రైతులకు, ప్రజలకు తలెత్తుతున్న ఇబ్బందులు, సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సర్వయ్య మాట్లాడుతూ వ్యాపారులు ఎవరు కూడా తమ వ్యాపార ప్రదేశంలో నేరుగా కొనుగోళ్లు జరుపకూడదని సూచించారు. రోడ్డుపై కొనుగోళ్లు, వాహనాల నిలిపివేతతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మార్కెట్ లోనే కొనుగోళ్లు చేయాలని వ్యాపారులకు సూచించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ను సందర్శించి మిర్చి రైతులతో చర్చించారు. ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, వ్యాపారస్తులు, కార్మిక సంఘ నాయకులు, దడువాయి సంఘ నాయకులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన హరీష్ నాయక్







**కేసముద్రం, మార్చి 28(పల్లె వెలుగు):** పవిత్ర రంజాన్ మాసమును పురస్కరించుకుని శుక్రవారం కేసముద్రం పట్టణ పరిధిలోని ముస్లీం సోదరులకు బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ ఇఫ్తార్ విందు సందర్భంగా హరీష్ నాయక్ మాట్లాడుతూ ముస్లీం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల చివరి పది రోజుల్లో పవిత్ర గ్రంథం ఖురాన్ భూమికి చేరిందనేది ముస్లింల నమ్మకమని, సంవత్సరం మొత్తం ఏ దానాలు, చేయకపోయినా, ఉపవాసాలు ఉండకపోయినా రంజాన్ నెలలో మాత్రం ముస్లిం సోదరులు తప్పకుండా దానధర్మాలు చేస్తారన్నారు. అనారోగ్యం కలిగిన వారు, వృద్ధులు, పిల్లలు తప్ప అందరూ ఈ రోజాలు (ఉపవాసాల)ను తప్పక పాటిస్తారని. రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు నిష్టగా 'రోజా' ఉపవాస దీక్షలను పాటిస్తారు. కేవలం ఆహార పానీయాలను మానివేయడం మాత్రమే 'రోజా' కాదు. నియమనిష్టలతో కూడుకున్న జీవన విధానమన్నారు. ఉపవాస దీక్ష పాటించేవారు అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా, నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం

## మొక్కజొన్న పంట చేతికి రాకపోవడంతో మనస్థాపానికి గురైన రైతులు ఆత్మహత్యలు
## ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త దేవేందర్



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 28 పల్లె వెలుగు** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 మనీ లెండింగ్ చట్టాలకు విరుద్ధంగా నకిలీ విత్తనాల కంపెనీలు అమ్మకాలు జరుపుతున్న బడా కంపెనీలో యజమానులు ప్రభుత్వానికి దాసోహం చేస్తూ మంత్రి సీతక్క ఇలాకా లోనే చలామణి కావడం కారణం ఏంటి? రాష్ట్రమంతటా ప్రశించుకోవడం జరుగుతుంది. రాష్ట్రమంతా లేని నకిలీ విత్తనాలు మంత్రి సీతక్క నియోజకవర్గానికి ఎలా వచ్చాయి. మంత్రి సీతక్క సొంత జిల్లాలో మంత్రి అండదండలతో ఏజెన్సీ ప్రాంతాలలో బడబాబుల దొంగ వ్యాపారాలు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసి ఆదివాసి పేద రైతులకు మొక్కజొన్న నకిలీ విత్తనాలు అంట పెట్టి ఆత్మహత్యలకు ప్రేరేపించిన కంపెనీ మీద కేసు పెట్టి వారికి తగిన న్యాయం చేయాలని ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త దేవేందర్ మాట్లాడుతూ శనివారం రోజున ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో మొక్కజొన్న నకిలీ సీడ్స్ విత్తనాలు రైతుకు చేర్చిన దళారుల వ్యాపారస్తులు .... ఆదివాసి గిరిజనుల మోసపోయిన రైతుల సమస్యలు తెలుసుకోవడానికి మరియు మ ృతి చెందిన రైతు కుటుంబాన్ని పరామర్శించడానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా,,కళ్యాణ్ నాయక్ గారు వస్తున్నారు. కావున బిజెపి జిల్లా నాయకులు మండల అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బిజెపి కుటుంబ సభ్యులకు తీర్పునిచ్చారు

# మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత.

**కేసముద్రం, మార్చి 28(పల్లె వెలుగు):** కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దామోదర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరినీ ప్రభుత్వం తరఫున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలి. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలి. ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి. నెలకు రూ.25 వేల పెన్షన్ అందించాలి. అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డులు అందించాలి. రాజీవ్ యువ శక్తి స్కీంలో ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, మోడెం రవీందర్ గౌడ్, దార్ల రామ్మూర్తి, శివారపు శ్రీధర్, వేల్పుల రేవంత్, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, జనిగల పరమేశ్వర్, వంగాల అశోక్, షేక్ ఇమాం, గాడిపెల్లి వెంకట్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం

## రూ.5,000 ఆర్థిక సాయం అందజేత..

**మహానంది, మార్చి 28పల్లె వెలుగు–**

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే జనసేన పార్టీ లక్ష్యం అని,తమ వంతు సహాయంగా ఆర్థిక చేయూత అందిస్తానని

జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం ఆర్ ఎస్ గాజులపల్లి గ్రామానికి చెందిన మహిళ భర్త మ ృతి చెందగా,అనారోగ్యంతో బాధపడుతూ, గత కొంత కాలంగా తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.విషయం తెలుసుకున్న ఆర్ ఎస్ గాజులపల్లె జనసేన పార్టీ నాయకుడు నల్లబోతుల మల్లికార్జున వారి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5000 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు.ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం వచ్చే విధంగా క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డిరామయ్య, బోనాసి ప్రసాద్, కులాయి, కళ్యాణ్, శ్రీను, వేణు, హరి తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా అభివృద్ధిపై కీలక మంత్రుల సమీక్ష సమావేశం



హైదరాబాద్: (సచివాలయం) పల్లె వెలుగు న్యూస్

మార్చి 28:- వరంగల్ జిల్లా పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని రెవెన్యూ శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని, దీనిని ద ృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని ద ృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలోగాని, పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా తాగునీరు గురించి ఇబ్బంది కలగకుండా, నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంపులను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర?న్, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ.
## ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి.





ములుగు జిల్లా బ్యూరో: మార్చి 28( పల్లె వెలుగు )

జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ. అధికారులను ఆదేశించారు.

శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ. తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్టీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్ లతో కలిసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీఏ , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివ ృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేడ్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డి ఎస్ పి రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన మొక్కజొన్న రైతుకు ఆర్థిక సాయం



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 28( పల్లె వెలుగు )

ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలంలలో సంభవించిన మొక్కజొన్న వైఫల్యం పై తేదీ. 25.3. 2025 రోజున రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యం లో ఆ ప్రాంత రైతులతో, అధికారులతో సమావేశం నిర్వహించి సమావేశంలో అందరి అభిప్రాయాలు సేకరించి రైతులకు త్వరితంగా స్వాంతన చేకూర్చే విధంగా పలు సూచనలు చేయడం జరిగినది. దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగము నేటి వరకు క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది. కమిషన్ సూచించిన విధంగా ఆత్మహత్య చేసుకున్న రైతు యొక్క గృహాన్ని శ్రీ మెన్ కమిటీ సందర్శించి నివేదికను తయారుచేసి జిల్లా అడ్మినిస్ట్రేషన్ కి పంపడం జరిగింది.

దీంతోపాటుగా మృతుని యొక్క కుటుంబానికి సత్వర ఆర్థిక సహాయం చేయుట కొరకు 25 వేల ఆర్థిక సహాయం ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జీవోఎంఎస్ నెంబర్.70 ప్రకారము మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్.ఎఫ్. బి.ఎస్. స్కీం కింద 20 వేల ఆర్థిక సహాయం చేయుటకు గాను చేయూత పోర్టల్ ద్వారా అప్లోడ్ చేయడం జరిగినది. అదేవిధంగా కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారం మృతుని యొక్క పిల్లలను ఏహెచ్ఎస్ బాయ్స్ లక్ష్మీ నగర్, టీ డబ్ల్యూ పిఎస్ చిరుతపల్లి నందు అడ్మిషన్ చేయడం జరిగినది. మరియొక కూతురిని స్థానిక అంగన్వాడీలో చేర్పించడం జరిగినది. పంట నష్టానికి సంబంధించిన నష్టపరిహారాన్ని నిర్ణేతించుటకు రేపు అనగా శనివారం29.3. 2025 నాడు కంపెనీ యొక్క ప్రతినిధులు మరియు ఆర్గనైజర్స్ తో కలెక్టరేట్ లో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. మీటింగ్లో పూర్తి నష్టపరిహార విలువను నిర్ధారించి నష్టపోయిన రైతులకు మేరుగా వారి అకౌంట్లో నష్టపరిహార మొత్తాన్ని వేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారము నష్టం సంభవించిన మండలాలలో అనగా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం లోని వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి.



## రక్తదాన శిబిరానికి విశేష స్పందన.
## గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్.

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 28 ( పల్లె వెలుగు )

సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివ ృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల అనుసారం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనల ప్రకారం శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం.సంపత్ రావు (టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులను అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఇట్టి కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో 280 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎంజిఎం వారు 148, రెడ్ క్రాస్ వారు 132 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ములుగు లయన్స్ క్లబ్, ములుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రక్తదాన శిబిరంలో అరటి పండ్లు మినరల్ వాటర్ బ్లడ్ దాతలకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ . పంకం లాల్. ( సెకండ్ కమెండ్)39 బి ఎన్. సి ఆర్ పి ఎఫ్.

ఎస్ ఎం టి . ఎస్ పి..రాజిత.డీసీ.

ఎస్ హెచ్ .సహీర్ అలీ.ఏసీ

ఎస్ ఎస్ టి . డాక్టర్.కే.తరకేశ్వరి

ఏ ఎల్ ఎల్ 39 బి ఎన్. సి ఆర్ పి ఎఫ్ .జవాన్స్, టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ సంఘాలు, లయన్స్ క్లబ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, సీఆర్పీఎఫ్ ములుగు, స్టేట్ బెటాలియన్ చల్వాయి, పోలీస్ శాఖ, వివిధ సంఘాల ఫోరమ్స్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెర్గు రమేష్ కార్యదర్శి చుంచు రమేష్ కొండి సాంబశివ, డి. బలరాం రెడ్డి, ముక్కు సుబ్బారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కార్యదర్శి కోశాధికారి చుంచు రమేష్ సిరూప సతీష్, వివిధ కార్యాలయాల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ములుగు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కె రామకృష్ణ?, సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి టీఎన్జీవోస్ అధ్యక్షులు పూలు రాజు సెక్రెటరీ చైతన్య మరియు సంఘ నాయకులు ఎం డి రఫీక్, జి జవహర్ రెడ్డి, కే శిరీష ఎం రాజు దేవరాజ్ శైలజ దుర్గారావు జవహర్ రెడ్డి బాలయ్య నరసింహ రాజేశ్వరరావు డి రాజు, ప్రదీప్ శ్రీవాణి సరిత పిట్టల రవి దిలీప్ కుమార్ సౌమ్యారెడ్డి పరం సింగ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టి జరిమానా మరియు వడ్డీలను మాఫీ చేయుటకు పథకం



ములుగు జిల్లా బ్యూరో: (పల్లె వెలుగు మార్చి 28:

జీఎస్టి అమలు లోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో పన్ను చెల్లింపు దారులు ఎదుర్కొన్న వివిధ సాంకేతిక సమస్యల వలన పన్ను చెల్లింపులలో వ్యత్యాసములు ఏర్పడినవి. వీటిపై జి ఎస్ టి అధికారులు పన్ను మదింపు చేసి పన్ను, జరిమానా మరియు వడ్డీ చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. అయితే, సదరు పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణించి ప్రభుత్వం అట్టి పన్ను ను చెల్లించినచో జరిమానా మరియు వడ్డీలను మాఫీ చేయుటకు ఒక పథకం ప్రవేశపెట్టినది. దీని ప్రకారం, 2017 -18 , 2018 -19 మరియు 2019 -20 సంవత్సరాలకు గాను మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించినచో దానిపై వేసిన జరిమానా (పెనాల్టీ) మరియు వడ్డీలు మాఫీ చేయబడతాయి. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్ట్ లో ఛాలెంజ్ చేసిన వారికి ఉత్తర్వులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అయితే, సదరు మదింపు చేసిన పన్ను ఈ నెల 31 వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంను వినియోగించుకో దలచిన పన్ను చెల్లింపు దారులు 31 మార్చ్ 2025 లోగా పన్ను చెల్లించి, 30 జూన్ 2025 లోగా జి ఎస్ టి పోర్టల్ ద్వారా సదరు దరఖాస్తు ను సమర్పించవలసి ఉంటుంది. కావున, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, గడువు ముగియడానికి యింకా రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న కారణంగా ఆసక్తి గల పన్ను చెల్లింపుదారులు దరఖాస్తు తో నిమిత్తం లేకుండా గడువు లోగా పన్ను చెల్లించవలసినదిగా సెంట్రల్ జి.ఎస్.టి మరియు కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ శ్రీ సందీప్ ప్రకాష్ గారు మరియు స్టేట్ జీఎస్టి కమీషనర్ శ్రీమతి హరిత గారు తెలిపారు. గడువులోగా పన్ను చెల్లించుటలో గాని, ఆ తర్వాత దరఖాస్తు చేయడంలో గాని ఎటువంటి సమస్యలు వచ్చినా లేదా మరిన్ని వివరములు తెలుసుకొనదలచినా తమ పరిధి లోని జి ఎస్ టి అధికారులను సంప్రదించ వలసినదిగా వారు కోరుతున్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకారణములు పంపిణీ కార్యక్రమము



ములుగు జిల్లా బ్యూరో : (పల్లె వెలుగు మార్చి 28:

ములుగు జిల్లాలోని మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవ ృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష తెలియజేయునది జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐఏఎస్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా దివ్యా%శీ%గులకు తెలియజేయునది తేది.29.03.2025 నాడు ఏటూరునాగారం నందు గల గిరిజన భవనము నందు గతము లో అలింకో వారిచే గుర్తించబడిన దివ్యా%శీ%గులు పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల దివ్యా%శీ%గులకు సహాయ ఉపకారణములు పంపిణీ కార్యక్రమము నిర్వహించడము జరుగును. కావున గతము లో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంప్ నందు పాల్గొన్న అర్హులైన దివ్యా%శీ%గులకు మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివ ృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పంపిణీ చేయబడును. కావున తప్పక హాజరు అయ్యి మీ యొక్క సహాయ ఉపకారణం తీసుకోగలరు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనేత శ్రీ కుంజా సూర్య గారు .



ములుగు జిల్లా ప్రతినిధి : (పల్లె వెలుగు ) మార్చి 28: శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి %ఽ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి %ఽ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ %ఽ% యువ నాయకుడు శ్రీ కుంజా సూర్య గారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... రంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాన పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమదాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ మల్ ఫిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం అదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు మైనార్టీ సోదరులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com